PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....




ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 36, సంపాదకులు : గొంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శనివారం - 27 - మార్చి - 2026 , వెల రూ.5/-




## వడ్డెర్లకు మైనింగ్ లీజులు...

- మరో యువగళం హామీ నెరవేర్చిన లోకేశ్
- వడ్డెర కో-ఆపరేటివ్ సొసైటీలకు ప్రభుత్వ కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కేటాయించాలి
- వడ్డెర సోదరుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుంది
- ఈ ప్రతిపాదనపై సమగ్రంగా చర్చించిన మంత్రివర్గం, వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయించేందుకు ఆమోదం
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు, పాదయాత్రలో వివిధ సామాజికవర్గాలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఒక్కొక్కటిగా అమలు

## కొత్త రాజధానిగా 'అమరావతి' పేరును

# అధికారికంగా చేర్చాలి

### కీలక అంశాలపై ఏపీ క్యాబినెట్ తీర్మానాలు ఇవే!

- అమరావతికి చట్టబద్ధమైన హోదా కల్పించేందుకు ఉద్దేశించిన తీర్మానానికి మంత్రివర్గం ఆమోదం
- ఈ నెల 28న జరగనున్న ప్రత్యేక శాసనసభ సమావేశంలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదం
- రాష్ట్రంలో కొత్తగా 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్




అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో రాజధాని అమరావతికి సంబంధించి అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. అమరావతికి చట్టబద్ధమైన హోదా కల్పించేందుకు ఉద్దేశించిన తీర్మానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని కోసం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5ను సవరించి, కొత్త రాజధానిగా 'అమరావతి' పేరును అధికారికంగా చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. మిగతా.. 2లో

## ఏపీ బస్సు ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి..

### 12 మంది ప్రయాణికులు సజీవ దహనం

- ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ లారీ ఢీ
- మృతులకు రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటన
- "ఏపీలోని మార్కాపురం జిల్లాలో జరిగిన ప్రమాదం చాలా విషాదకరం




అమరావతి: ఏపీలోని మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో భారీ అగ్నిప్రమాదం సంభవించి 12 మంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. మరో 22 మందికి మిగతా.. 2లో

## తుర్కియే ఆయిల్ ట్యాంకర్‌పై డ్రోన్ దాడి..

## బాస్ఫోరస్ జలసంధిలో ఉద్రిక్తత

నల్ల సముద్రంలో డ్రోన్ దాడి జరగడం కలకలం





సుమారు 10 లక్షల బ్యారెళ్ల ముడి చమురుతో ప్రయాణిస్తున్న ఎం/టీ ఆల్టురా అనే నౌకను ఓ గుర్తుతెలియని డ్రోన్ ఢీ

## ఈ రెండు రంగాలకు

# అత్యంత ప్రాధాన్యం

### గత ప్రభుత్వం రూ. 627 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలను మిగిల్చింది

- తెలంగాణలో విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది
- కేటాయించిన నిధుల్లో ఒక్క రూపాయి కూడా కోత విధించే ప్రసక్తే లేదు
- అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తామని అసెంబ్లీ వేదికగా హామీ
- రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని అందించి భరోసా కల్పిస్తాం



హైదరాబాద్: తెలంగాణలో విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ రెండు రంగాలకు కేటాయించిన నిధుల్లో ఒక్క రూపాయి కూడా కోత విధించే ప్రసక్తే లేదని, అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తామని మిగతా.. 2లో




## మార్కాపురం బస్సు ప్రమాదంపై సీఎం రేవంత్ విచారం..

### అధికారులకు కీలక ఆదేశాలు

- 12 మంది సజీవ దహనం కావడం, పలువురు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన తీవ్ర విచారం
- ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశం
- మృతులు, గాయపడిన వారి వివరాలను తెలుసుకునేందుకు ఏపీ అధికారులతో సమన్వయం చేసుకోవాలి
- గాయపడిన వారికి సాధ్యమైనంత ఉత్తమ వైద్య సంరక్షణ అందేలా చూడాలని స్పష్టం

## పశ్చిమాసియా యుద్ధం..

## నేడు ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ కీలక సమావేశం




- సంక్లిష్ట పరిస్థితులు సుదీర్ఘకాలం కొనసాగే అవకాశం
- సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమిండియాలా పనిచేయాలి
- ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలి

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, ప్రధానమంత్రి మిగతా.. 2లో

## హైదరాబాద్‌తో పోల్చొద్దు..

# బెంగళూరు స్థాయి వేరు

- ప్రపంచ టెక్ హబ్స్ జాబితాలో 6వ స్థానంలో ఉన్న బెంగళూరు
- 26వ స్థానంలో ఉన్న హైదరాబాద్‌తో పోల్చడం తగదు
- "ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, ప్రపంచంలోని టాప్ 10 టెక్ హబ్స్‌లో బెంగళూరు ఒకటి
- దేశంలో బెంగళూరుతో పోల్చదగిన నగరం మరొకటి లేదు



బెంగళూరు : బెంగళూరు నగరాన్ని హైదరాబాద్‌తో పోల్చవద్దని, ఈ రెండు నగరాల మధ్య పోలిక సరికాదని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ప్రపంచ టెక్ హబ్స్ జాబితాలో 6వ స్థానంలో ఉన్న బెంగళూరును, 26వ స్థానంలో ఉన్న హైదరాబాద్‌తో పోల్చడం తగదని ఆయన అన్నారు. కర్ణాటక మిగతా.. 2లో

## నన్ను ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఉండమన్నారు..

## కానీ నేనే రిజెక్ట్ చేశా: ట్రంప్ సంచలన వ్యాఖ్యలు




- దాదాపు నెల రోజులుగా ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు చర్చలు జరుగుతున్నాయి
- 'ఇరాన్ దేశానికి అధిపతిగా ఉండే ఉద్యోగం కన్నా తక్కువగా కోరుకునే పదవి మరొకటి లేదు
- వారు నన్ను తదుపరి సుప్రీం లీడర్‌గా చేయాలనుకుంటున్నారు. కానీ నేను 'వద్దు, ధన్యవాదాలు' అని చెప్పేశాను"

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ లారీ ఢీ

### 12 మంది ప్రయాణికులు సజీవ దహనం

- మార్కాపురం బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి .. కీలక ఆదేశాల జారీ
- మార్కాపురం బస్సు ప్రమాదం అత్యంత బాధాకరం: మంత్రి నారా లోకేశ్
- మార్కాపురం ఘోర ప్రమాదంపై మంత్రులు, వైఎస్ షర్మిల దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు సాయం అందించాలి



ప్రకాశం జిల్లా : ప్రకాశం జిల్లా మార్కాపురం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం తెల్లవారుజామున రాయవరం గ్రామ సమీపంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు, టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో మిగతా.. 2లో

## సర్కారీ బడుల్లో ఇక చేపల కూర..

## రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం



- రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అసెంబ్లీలో వెల్లడి
- సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ ఈ ప్రకటన
- విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం
- పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని, వారి కోసం ప్రత్యేకంగా 'తిలాపియా' అనే జాతి చేప

## రాహుల్ కంటే ప్రియాంక బెటర్..

## విపక్ష నేతపై కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు




- రాహుల్ గాంధీకి ఇంకా రాజకీయ పరిణతి రాలేదు
- లోక్‌సభలో రాహుల్ గాంధీ వ్యవహరించే తీరు, అంశాలను లేవనెత్తే విధానంలో విపక్ష నేతకు ఉండాల్సిన గంభీరత కనిపించడం లేదు
- "రాహుల్ గాంధీలో రాజకీయ పరిపక్వత లోపించిందని నేను భావిస్తున్నాను"

### తుర్కియే ఆయిల్ ట్యాంకర్‌పై డ్రోన్ దాడి..
## బాస్ఫోరస్ జలసంధిలో ఉద్రిక్తత

ఢిల్లీ: తుర్కియేకి చెందిన భారీ చమురు ట్యాంకర్‌పై నల్ల సముద్రంలో డ్రోన్ దాడి జరగడం కలకలం రేపింది. ఇస్తాంబుల్ సమీపంలోని అత్యంత కీలకమైన బాస్ఫోరస్ జలసంధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. సుమారు 10 లక్షల బ్యారెళ్ల ముడి చమురుతో ప్రయాణిస్తున్న ఎం/టీ ఆల్టురా అనే నౌకను ఓ గుర్తుతెలియని డ్రోన్ ఢీకొట్టింది. డ్రోన్ ఢీకొన్న వెంటనే నౌకలో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన తుర్కియే రక్షణ దళాలు వేగంగా స్పందించి మంటలను ఆర్పివేశాయి. ఈ ఘటనలో ఎలాంటి చమురు లీకేజీ జరగలేదని అధికారులు తెలిపారు. ప్రపంచ వాణిజ్యం, చమురు రవాణాలో బాస్ఫోరస్ జలసంధి అత్యంత వ్యూహాత్మకమైన మార్గం. ఇక్కడ దాడి జరగడం అంతర్జాతీయ నౌకాయాన వర్గాల్లో ఆందోళన నింపింది. ఈ దాడికి ఇప్పటివరకు ఏ సంస్థ బాధ్యత ప్రకటించుకోలేదు. అయితే, ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రాంతీయంగా అస్థిరత సృష్టించేందుకు శత్రు దేశాలు ఈ దాడికి పాల్పడి ఉండవచ్చని తుర్కియే సందేహిస్తోంది. ఈ ఘటన నేపథ్యంలో, భద్రతా కారణాల రీత్యా బాస్ఫోరస్ జలసంధిలో నౌకల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. అధికారులు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టి, భద్రతను సమీక్షిస్తున్నారు.

### నన్ను ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఉండమన్నారు..
## కానీ నేనే రిజెక్ట్ చేశా: ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ దేశ సుప్రీం లీడర్ పదవిని తనకు ఆఫర్ చేశారని, కానీ తాను దానిని తిరస్కరించానని అన్నారు. దాదాపు నెల రోజులుగా ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు చర్చలు జరుగుతున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. అయితే, ట్రంప్ వాదనలను టెహ్రాన్ ఇదివరకే ఖండించిన విషయం తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ నిధుల సేకరణ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ ఈ వింత వాదనను తెరపైకి తెచ్చారు. "ఇరాన్ దేశానికి అధిపతిగా ఉండే ఉద్యోగం కన్నా తక్కువగా కోరుకునే పదవి మరొకటి లేదు. వారు నన్ను తదుపరి సుప్రీం లీడర్‌గా చేయాలనుకుంటున్నారు. కానీ నేను 'వద్దు, ధన్యవాదాలు' అని చెప్పేశాను" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. గత నెలలో జరిగిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యకు గురయ్యారు. ఆ తర్వాత ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీని కొత్త నాయకుడిగా ప్రకటించారు. అయితే, యుద్ధం మొదలైనప్పటి నుంచి మొజ్తబా బహిరంగంగా కనిపించలేదు. దాడుల్లో ఆయన గాయపడి ఉండొచ్చని వార్తలు వస్తున్నాయి. ఇరాన్‌పై చేపట్టిన ఆపరేషన్‌ను 'సైనిక విధ్వంసం'గా అభివర్ణించిన ట్రంప్, యుద్ధంలో అమెరికా ఘనవిజయం సాధించిందని మరోసారి ప్రకటించారు. "మేము ఇరాన్ విషయంలో భారీ విజయం సాధిస్తున్నాం. వారు మాతో చర్చలు జరుపుతున్నారు. ఒప్పందం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ ఆ విషయాన్ని బయటకు చెప్పడానికి భయపడుతున్నారు. సొంత ప్రజల చేతిలో లేదా మా చేతిలో చనిపోతామనే భయంతో వారున్నారు" అని ట్రంప్ పేర్కొన్నారు.

### రాహుల్ కంటే ప్రియాంక బెటర్..
## విపక్ష నేతపై కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: లోక్‌సభలో విపక్ష నేతగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కంటే ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా మెరుగైన ఎంపిక అయి ఉండేవారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీకి ఇంకా రాజకీయ పరిణతి రాలేదని ఆయన విమర్శించారు. ఢిల్లీలో జరిగిన 'టైమ్స్ నౌ సమ్మిట్ 2026'లో మాట్లాడుతూ రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభలో రాహుల్ గాంధీ వ్యవహరించే తీరు, అంశాలను లేవనెత్తే విధానంలో విపక్ష నేతకు ఉండాల్సిన గంభీరత కనిపించడం లేదని రిజిజు అన్నారు. "రాహుల్ గాంధీలో రాజకీయ పరిపక్వత లోపించిందని నేను భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడమే కాకుండా, నిర్మాణాత్మక సూచనలు ఇవ్వడంలో విపక్ష నేత పాత్ర కీలకమని, కానీ రాహుల్ గాంధీలో అది కొరవడిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాహుల్‌తో పోలిస్తే ప్రియాంక గాంధీకి రాజకీయాలపై మంచి అవగాహన ఉందని, ప్రజలతో కలిసిపోయే నైపుణ్యం ఆమెకు ఎక్కువగా ఉందని రిజిజు అభిప్రాయపడ్డారు. ఒకవేళ ఆమె విపక్ష నేతగా ఉండి ఉంటే, సభలో చర్చలు మరింత అర్థవంతంగా సాగి ఉండేవని అన్నారు. అయితే, రిజిజు వ్యాఖ్యల వెనుక రాజకీయ వ్యూహం ఉందని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. రాహుల్ గాంధీ ఇమేజ్‌ను దెబ్బతీయడంతో పాటు, గాంధీ కుటుంబంలో విభేదాలు సృష్టించేందుకే బీజేపీ నేతలు ఉద్దేశపూర్వకంగా ప్రియాంక పేరును తెరపైకి తెస్తున్నారని విమర్శిస్తున్నాయి. మొత్తంగా, విపక్ష నేత విషయంలో రిజిజు చేసిన ఈ పోలిక జాతీయ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది.

### సర్కారీ బడుల్లో ఇక చేపల కూర..
## రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

హైదరాబాద్: తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక తీపి కబురు అందించింది. ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సన్నబియ్యంతో పాటు పౌష్టికాహారం అందిస్తుండగా, ఇకపై ఆ మెనూలో చేపల కూరను కూడా చేర్చనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అసెంబ్లీలో వెల్లడించారు. సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ ఈ ప్రకటన చేశారు. విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. "మధ్యాహ్న భోజన పథకంలో చేపల కూరను అందిస్తాం. ఈ అంశంపై ఇప్పటికే కేబినెట్‌లో చర్చించాం" అని ఆయన వివరించారు. పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని, వారి కోసం ప్రత్యేకంగా 'తిలాపియా' అనే జాతి చేపలను పెంచనున్నట్లు మంత్రి తెలిపారు. "ఈ చేపకు మధ్యలో ఒక్కటే వెన్నుముల్లు ఉంటుంది. కాబట్టి పిల్లలు ఎలాంటి ఇబ్బంది లేకుండా తినవచ్చు. వీటిని ప్రత్యేకంగా పెంచి విద్యార్థులకు అందిస్తాం" అని శ్రీహరి పేర్కొన్నారు. రాష్ట్రంలో బలమైన పశుసంపద ఉందని, గుడ్ల ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని ఆయన గుర్తుచేశారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడంతో పాటు, గ్రామస్థాయిలో క్రీడలను బలోపేతం చేసేందుకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని మంత్రి తెలిపారు.

## పశ్చిమాసియా యుద్ధం..
## నేడు ముఖ్యమంత్రులతో
## ప్రధాని మోదీ కీలక సమావేశం

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేడు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులతో సమావేశం కానున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎంలతో మాట్లాడనున్నారు. పశ్చిమాసియాలో 27 రోజులుగా యుద్ధ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. యుద్ధానికి అమెరికా తాత్కాలిక విరామం ప్రకటించినప్పటికీ, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య సంఘర్షణ కొనసాగుతోంది.

సంక్లిష్ట పరిస్థితులు సుదీర్ఘకాలం కొనసాగే అవకాశం

పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఇది అందరికీ పరీక్షా సమయమని అన్నారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమిండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని సూచించారు. కాగా, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్టు తెలుస్తోంది.

### మార్కాపురం బస్సు ప్రమాదంపై
## సీఎం రేవంత్ విచారం..
### అధికారులకు కీలక ఆదేశాలు

మార్కాపురం: ఏపీలోని మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో 12 మంది సజీవ దహనం కావడం, పలువురు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన తీవ్ర విచారం వెలిబుచ్చారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదానికి గురైన బస్సు తెలంగాణలోని నిర్మల్ నుంచి నెల్లూరుకు వెళ్తుండటంతో సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు. మృతులు, గాయపడిన వారి వివరాలను తెలుసుకునేందుకు ఏపీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గాయపడిన వారికి సాధ్యమైనంత ఉత్తమ వైద్య సంరక్షణ అందేలా చూడాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సీఎస్ రామకృష్ణారావు వెంటనే ఏపీ సీఎస్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

అసలేం జరిగిందంటే..

గురువారం ఉదయం సుమారు 6:30 గంటల సమయంలో మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద ఈ ఘోర ప్రమాదం జరిగింది. హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు ఒక క్వారీ సమీపంలో టిప్పర్ ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న వెంటనే రెండు వాహనాల్లోనూ భారీగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 35 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఈ దుర్ఘటనలో బస్సు, టిప్పర్ రెండూ పూర్తిగా దగ్ధమయ్యాయి. 12 మంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకుని అక్కడికక్కడే సజీవ దహనం అయ్యారు. మరో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు.

టీపీసీసీ అధ్యక్షుడి సంతాపం

ఈ ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిర్మల్ నుంచి వింజమూరు వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురై, ప్రయాణికులు సజీవ దహనం కావడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించి, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

### కొత్త రాజధానిగా 'అమరావతి' పేరును
## అధికారికంగా చేర్చాలి

అసెంబ్లీ వేదికగా హామీ ఇచ్చారు. శాసనసభలో పద్దులపై జరిగిన చర్చకు ఆయన సమాధానమిచ్చారు. ఆరోగ్యశ్రీ పథకం కింద బకాయిలు పేరుకుపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులు మూతపడుతున్నాయంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని సీఎం కొట్టిపారేశారు. తాము అధికారంలోకి వచ్చే నాటికి గత ప్రభుత్వం రూ. 627 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలను మిగిల్చిందని, ఆ భారాన్ని మోస్తూనే పథకం పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామని గుర్తుచేశారు. 2023 డిసెంబర్ 8 నుంచి ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వ ఆసుపత్రులకు ఈ నెల 28న జరగనున్న ప్రత్యేక శాసనసభ సమావేశంలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదం తెలుపనున్నారు. అనంతరం, పునర్విభజన చట్టంలో సవరణల కోసం ఈ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి పంపుతారు. ఈ చర్యతో అమరావతి రాజధానికి చట్టపరమైన భద్రత లభించనుంది. ఈ సమావేశంలో మరిన్ని కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. రాష్ట్రంలో కొత్తగా 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, నీరుకొండలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి అనుమతి మంజూరు చేశారు. వీటితో పాటు, ఖనిజ లీజుల కేటాయింపులో వడ్డెర సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని నిర్ణయించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేసే ప్రతిపాదనకు, కుప్పం బాలికల పాఠశాలలో కొత్త పోస్టుల మంజూరుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

## ఈ రెండు రంగాలకు
## అత్యంత ప్రాధాన్యం

మొదటి పేజి తరువాయి

రూ. 927 కోట్లు, ప్రైవేటు ఆసుపత్రులకు రూ. 1,480 కోట్లు కలిపి మొత్తం రూ. 2,408 కోట్లు చెల్లించామని వివరించారు. ప్రస్తుతం చెల్లించాల్సిన రూ. 727 కోట్ల బకాయిల్లో అత్యధికం గత ప్రభుత్వానివేనని తెలిపారు. రాష్ట్రంలోని 35 మెడికల్ కాలేజీలకు అనుబంధంగా ఉన్న బోధనాసుపత్రులకు రోగులు వెళ్లడం లేదని, అక్కడ వైద్యుల కొరత ఉందని సీఎం అంగీకరించారు. ఈ ఆసుపత్రులను బలోపేతం చేసేందుకు ఆరోగ్యశ్రీ రోగులను అక్కడికి రిఫర్ చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామన్నారు. వాటి పాలనా పర్యవేక్షణకు గ్రూప్-1 స్థాయి అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. అల్వాల్, ఎల్బీనగర్, సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆసుపత్రులను సూపర్ స్పెషాలిటీలుగా మారుస్తామని, రూ. 3,000 కోట్లతో ఉస్మానియాకు కొత్త భవనం నిర్మిస్తామని ప్రకటించారు. సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) దరఖాస్తులను ఆన్‌లైన్ చేసి అక్రమాలకు అడ్డుకట్ట వేశామని, ఇప్పటివరకు రూ. 2,046 కోట్లు విడుదల చేశామని చెప్పారు. కులగణన సమాచారం ఆధారంగా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని అందించి భరోసా కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ఏపీ బస్సు ప్రమాదంపై
## ప్రధాని దిగ్భ్రాంతి..

మొదటి పేజి తరువాయి

మరో 22 మందికి గాయాలయ్యాయి. ఈ విషాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధాని పరిహారం ప్రకటించారు. "ఏపీలోని మార్కాపురం జిల్లాలో జరిగిన ప్రమాదం చాలా విషాదకరం. ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలి" అని ఆయన అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) 'ఎక్స్'లో వెల్లడించింది.

## హైదరాబాద్‌తో పోల్చొద్దు..
## బెంగళూరు స్థాయి వేరు

మొదటి పేజి తరువాయి

కర్ణాటక శాసనసభలో బెంగళూరు అభివృద్ధిపై జరిగిన చర్చలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, ప్రపంచంలోని టాప్ 10 టెక్ హబ్స్‌లో బెంగళూరు ఒకటిగా నిలిచింది. ఈ జాబితాలో శాన్ ఫ్రాన్సిస్కో మొదటి స్థానంలో, లండన్ రెండో స్థానంలో ఉన్నాయి. 5వ స్థానంలో ఉన్న బీజింగ్ తర్వాత బెంగళూరు 6వ స్థానాన్ని దక్కించుకుంది. హైదరాబాద్ 26వ స్థానంలో ఉంది. అందుకే, హైదరాబాద్‌తో పోటీ పడాలని నేను అనుకోవడం లేదు" అని శివకుమార్ వివరించారు. ఈ చర్చలో మాజీ ఉప ముఖ్యమంత్రి సీఎన్ అశ్వత్ నారాయణ్ జోక్యం చేసుకుంటూ, దేశంలో బెంగళూరుతో పోల్చదగిన నగరం మరొకటి లేదన్నారు. జీవన వ్యయం విషయంలో హైదరాబాద్ 50 శాతం తక్కువగా ఉండొచ్చని, కానీ బెంగళూరులో ఉన్న ప్రతిభ, కాస్మోపాలిటన్ సంస్కృతి మరెక్కడా లేవని తెలిపారు. బెంగళూరు అభివృద్ధిలో ప్రభుత్వాల పాత్ర నామమాత్రమేనని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిపై ఆరోగ్య మంత్రి దినేశ్ గుండూరావు స్పందిస్తూ.. ప్రభుత్వ రంగ సంస్థలు, విద్యాసంస్థలను ఏర్పాటు చేయడం వల్లే బెంగళూరుకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, అదే ఐటీ విప్లవానికి బాటలు వేసిందని అన్నారు. ప్రతిపక్ష నేత ఆర్. అశోక్ మాట్లాడుతూ, మీడియానే రెండు నగరాలను పోలుస్తోందని, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున ఈ విషయం రాజకీయంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. డీకే శివకుమార్ బెంగళూరు ఘనతను వివరిస్తూ.. నగరంలో 26 లక్షల మంది ఐటీ నిపుణులు, 400 ఫార్చ్యూన్ 500 కంపెనీలు, 250 ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయని తెలిపారు. అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో 13.5 లక్షల మంది ఇంజనీర్లు ఉంటే, ఒక్క బెంగళూరులోనే 26 లక్షల మంది ఉన్నారని, ఇదే బెంగళూరు బలమని అన్నారు. బెంగళూరు తనకు సర్వస్వం ఇచ్చిందని, నగరాభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ లారీ ఢీ

మొదటి పేజి తరువాయి



12 మంది ప్రయాణికులు సజీవ దహనం అయిన విషయం తెలిసిందే. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఘటన తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు మార్కాపురం జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలకు అండగా నిలవాలని అధికారులకు సూచించారు.

మార్కాపురం బస్సు ప్రమాదం అత్యంత బాధాకరం: మంత్రి నారా లోకేశ్

ప్రకాశం జిల్లా మార్కాపురం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాయవరం వద్ద టిప్పర్, ప్రైవేటు బస్సు ఢీకొన్న ఘటనలో పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన ఆవేదన చెందారు. ఈ మేరకు గురువారం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ దుర్ఘటన అత్యంత బాధాకరమని లోకేశ్ పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి అవసరమైన అత్యున్నత వైద్య సాయం అందించాలని ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. "క్షతగాత్రులకు అవసరమైన వైద్యసాయంపై ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను" అని తన పోస్టులో పేర్కొన్నారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ఘటనలో టిప్పర్, ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొన్న తర్వాత బస్సులో మంటలు చెలరేగడంతో పలువురు ప్రయాణికులు సజీవ దహనమైన విషయం తెలిసిందే.

మార్కాపురం ఘోర ప్రమాదంపై మంత్రులు, వైఎస్ షర్మిల దిగ్భ్రాంతి

ప్రకాశం జిల్లా మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై పలువురు మంత్రులు విచారం వ్యక్తం చేశారు. హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ తక్షణమే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. అనంతరం ఆమె హుటాహుటిన విజయవాడ నుంచి ఘటనా స్థలానికి బయలుదేరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రామనారాయణ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, సవిత, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేశ్ తదితరులు కూడా ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్యం అందేలా చూడాలని, సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు.

మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు సాయం అందించాలి

ఈ ప్రమాదంపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని, ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### వడ్డెర్లకు మైనింగ్ లీజులు...
## మరో యువగళం హామీ నెరవేర్చిన లోకేశ్

అమరావతి: రాష్ట్రంలోని వడ్డెర సామాజికవర్గ అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేసింది. వారి కులవృత్తిని ప్రోత్సహించి, ఆర్థికంగా చేయూతనిచ్చే లక్ష్యంతో వడ్డెర కో-ఆపరేటివ్ సొసైటీలకు ప్రభుత్వ కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కేటాయించాలని ఏపీ క్యాబినెట్ మంత్రివర్గం నిర్ణయించింది. మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తన యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చే క్రమంలో ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో లోకేశ్ పాదయాత్ర చేస్తున్న సమయంలో పలుచోట్ల వడ్డెర సామాజికవర్గానికి చెందిన సోదరులు ఆయన్ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమ కులవృత్తి అయిన రాళ్లు కొట్టడం, మట్టి పనులు చేసుకుని జీవించేందుకు ప్రభుత్వ ఆధీనంలోని కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కల్పిస్తే తమకు జీవనోపాధి లభిస్తుందని విన్నవించారు. వారి వినతికి సానుకూలంగా స్పందించిన లోకేశ్, తాము అధికారంలోకి రాగానే తప్పకుండా న్యాయం చేస్తామని అప్పట్లో భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, ఇటీవలి కేబినెట్ సమావేశంలో మంత్రి లోకేశ్ ఈ అంశాన్ని ప్రతిపాదనగా తీసుకువచ్చారు. వడ్డెర సోదరుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఈ ప్రతిపాదనపై సమగ్రంగా చర్చించిన మంత్రివర్గం, వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించిన పూర్తిస్థాయి మార్గదర్శకాలు, విధివిధానాలతో త్వరలోనే ప్రభుత్వం అధికారికంగా జీవో (ప్రభుత్వ ఉత్తర్వు) జారీ చేయనుంది. యువగళం పాదయాత్రలో ప్రతిరోజూ వివిధ వర్గాల ప్రజలతో సమావేశమై వారి సమస్యలను లోకేశ్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు, పాదయాత్రలో వివిధ సామాజికవర్గాలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది వడ్డెర కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.

### ప్రపంచంలో మోస్ట్ పాప్యులర్ నేతగా ప్రధాని మోదీ...
## పొంగిపోతున్న బీజేపీ నేతలు

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా మరోసారి నిలిచారు. అమెరికాకు చెందిన ప్రముఖ డేటా అనలిటిక్స్ సంస్థ 'మార్నింగ్ కన్సల్ట్' నిర్వహించిన సర్వేలో ఆయన 68 శాతం అప్రూవల్ రేటింగ్‌తో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. మార్చి 2 నుంచి 8వ తేదీ మధ్య ఈ సర్వే నిర్వహించారు. ఈ సర్వే ఫలితాలను బీజేపీ నేతలు స్వాగతిస్తూ, ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. ఈ విషయంపై ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య స్పందిస్తూ, "ప్రధాని మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచే ఉత్తమ నేత. ఇప్పుడు ప్రధానిగా ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా కొనసాగుతున్నారు. కేవలం సర్వేల ఆధారంగానే కాకుండా, ఆయన జీవితాంతం చేసిన సేవ వల్లే ఈ గుర్తింపు లభించింది" అని అన్నారు. యూపీ మంత్రి దానిష్ ఆజాద్ అన్సారీ మాట్లాడుతూ, "మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధిలో కొత్త శిఖరాలను అందుకుంది. ప్రపంచ పురోగతిలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని నిరూపించాం. ఆయన నాయకత్వం వల్లే ప్రపంచ దేశాలతో మన సంబంధాలు బలపడ్డాయి" అని వివరించారు. ఇదే అభిప్రాయాన్ని బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్, మహారాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ కూడా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధ నాయకుడని, ఆయన పనితీరు దేశానికి గర్వకారణమని వారు కొనియాడారు. ఈ ఘనత సాధించినందుకు ప్రధాని మోదీకి దేశం తరపున అభినందనలు తెలిపారు.

### మోత ప్రారంభం..
## పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన నయారా

ఢిల్లీ: పశ్చిమాసియా యుద్ధం వల్ల అంతర్జాతీయంగా క్రూడాయిల్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడుతున్న తరుణంలో, దేశీయంగా ఇంధన ధరల సెగ మొదలైంది. ముఖ్యంగా ప్రైవేట్ చమురు దిగ్గజం నయారా ఎనర్జీ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు వాహనదారులకు పెద్ద షాక్ ఇచ్చింది. రష్యాకు చెందిన 'రాస్‌నెఫ్ట్' భాగస్వామ్యం ఉన్న ఈ సంస్థ... పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచుతూ సామాన్యుడి జేబుకు చిల్లు పెట్టింది. నయారా ఎనర్జీ దేశ వ్యాప్తంగా ఉన్న తన 7,000 అవుట్‌లెట్లలో లీటరు పెట్రోల్‌పై రూ. 5, డీజిల్‌పై రూ. 3 వరకు ధరలను పెంచింది. కొన్ని రాష్ట్రాల్లో వ్యాట్ ప్రభావంతో ఈ పెంపు రూ. 5.30 కి కూడా చేరింది. ఇండస్ట్రియల్ డీజిల్ ధరను లీటరుకు ఏకంగా రూ. 22 పెంచింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరల అస్థిరత, సప్లై చైన్ సమస్యలనే కారణాలుగా చూపుతూ ఈ పెంపును తక్షణమే అమలులోకి తెచ్చారు. అయితే, ఊరట కలిగించే విషయం ఏంటంటే... మార్కెట్‌లో 90 శాతం వాటా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం, మరో ప్రైవేట్ దిగ్గజం రిలయన్స్-బీపీ ప్రస్తుతానికి సాధారణ ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. యుద్ధం ముదురుతున్న కొద్దీ ప్రభుత్వ రంగ సంస్థలు కూడా రేట్లను పెంచుతాయేమోనన్న భయంతో వాహనదారులు బంకుల వద్ద క్యూ కడుతున్నారు. పశ్చిమాసియా సంక్షోభం ఇప్పట్లో ముగియకపోతే దేశవ్యాప్తంగా పెట్రోల్ ధరలు ఎక్కడికో వెళతాయనే ఆందోళన కూడా వ్యక్తమవుతోంది.

### అమరావతిపై అసెంబ్లీలో తీర్మానం అనేది
## చంద్రబాబు ఆడుతున్న డ్రామా: సజ్జల

అమరావతి: ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తుండటాన్ని వైసీపీ తీవ్రంగా తప్పుబట్టింది. ఈ పరిణామాలపై ఆ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో తీర్మానం చేయడం అనేది కేవలం ప్రజలను మభ్యపెట్టడానికి చంద్రబాబు ఆడుతున్న 'డ్రామా' అని ఆయన అభివర్ణించారు. కేవలం అసెంబ్లీని మాత్రమే ఎందుకు సమావేశపరుస్తున్నారని, మండలిని ఎందుకు పిలవలేదని ఆయన ప్రశ్నించారు. రాజధానిని ఒక 'శాశ్వత కామధేనువు'గా మార్చుకుని చంద్రబాబు అక్కడ అవినీతి యజ్ఞం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో టెండర్లు ఖరారైన పనులకు మళ్లీ కొత్తగా టెండర్లు పిలవడం, డిజైన్ల పేరుతో రూ. 400 కోట్లు ఖర్చు చేయడం వెనుక పెద్ద గూడుపుఠాణి ఉందని ఆరోపించారు. జగన్ గారు ఎప్పుడూ అమరావతికి వ్యతిరేకం కాదని, అందుకే అధికారంలోకి రాకముందే అక్కడ ఇల్లు కట్టుకున్నారని గుర్తు చేశారు. తాము ప్రశ్నిస్తోంది కేవలం అక్కడ జరుగుతున్న దోపిడీ, పారదర్శకత లేని పనుల గురించేనని అన్నారు. రాజధాని కనెక్టివిటీ కోసం వెస్ట్ బైపాస్ వంటి పనులను వైసీపీ హయాంలోనే పూర్తి చేశామని, కానీ ఇప్పుడు చంద్రబాబు కేవలం అప్పులు తెచ్చి మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల రూపంలో కమీషన్లు కొట్టేస్తున్నారని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన ప్లాట్లను అభివృద్ధి చేయకుండా, కేవలం తన సొంత ఇంటి నిర్మాణాన్ని మాత్రమే జోరుగా సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. అమరావతి పేరుతో రాష్ట్ర భవిష్యత్తును చీకట్లోకి నెడుతున్నారని, ప్రజల సొమ్మును పీల్చి పిప్పి చేస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

### అమరావతికి చట్టబద్ధత కల్పించేలా ఏపీ క్యాబినెట్ తీర్మానం

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ క్యాబినెట్ భేటీ ముగిసింది. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ.. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5ను సవరించాల్సిందిగా మంత్రివర్గం తీర్మానం చేసింది. కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా నీరుకొండలో ఎస్ఆర్ఎం వర్సిటీ, 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. రాష్ట్రంలో 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటుకు ఆమోదం, వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజుల కేటాయింపులపై చర్చ, ఖనిజ లీజుల కేటాయింపులో ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50శాతం రాయితీ, కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ పోస్టుల మంజూరుకు ఆమోదం, 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ, జలవనరుల శాఖలో వివిధ ప్రాజెక్టుల ఆధునికీకరణ, మరమ్మతులకు పరిపాలన అనుమతులు, వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకున్న రాష్ట్ర మంత్రివర్గం, ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది.కొత్త రాజధానిగా సీఆర్డీఏ చట్టం పరిధిలోని అమరావతి పేరు చేర్చాలని క్యాబినెట్ తీర్మానించింది. ఎల్లుండి అసెంబ్లీలో 4 గంటలపాటు చర్చించి తీర్మానించాలని నిర్ణయించింది. రాజధాని చరిత్రను ప్రజలకు తెలియ జేయాలని సీఎం చంద్రబాబు క్యాబినెట్‌కు సూచించారు. క్యాబినెట్ సమావేశంలో భాగంగా విద్యుత్ వ్యవస్థపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 5 నుంచి 14 లోపు ప్రతి నియోజకవర్గంలో 2 వేల చొప్పున సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. పీఎం కుసుమ్ ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థల్ని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ల వద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాంకేతికత అందిపుచ్చుకుంటూ సంస్కరణలు తీసుకొస్తూ విద్యుత్‌శాఖ ముందుకెళ్లాలని సూచించారు. " ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోంది. కేంద్ర సాయం అప్పులు, వడ్డీలు కట్టేందుకే సరిపోతోంది. క్లిష్టపరిస్థితుల్లోనూ సంక్షేమం అందిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్ర పథకాలను ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నాం. ఈ పార్లమెంట్ భేటీలోనే రాజధానిగా అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లు పెడతారు" అని సీఎం చంద్రబాబు అన్నారు.

### విద్య, పేదల వైద్యం మాకు అత్యంత ప్రాధాన్యాంశాలు

హైదరాబాద్: విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. శాసనసభలో సీఎం మాట్లాడారు. గత ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిలను పెండింగ్‌లో ఉంచిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పటివరకు తమ ప్రభుత్వం రూ.2,408 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించినట్లు సీఎం వివరించారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.

## నగరి లో ప్రజా సమస్యలపై దృష్టి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్



నేటి శుభోదయ,చిత్తూర్ జిల్లా నగిరి.:ఈ రోజు నగరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో గౌరవ ఎమ్మెల్యే శ్రీ గాలి భాను ప్రకాష్ గారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యే గారికి అర్జీ రూపంలో అందజేశారు. ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే గారు సంబంధిత శాఖల అధికారులతో చర్చించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయడం తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ గారు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.



## వర్జీనియా పొగాకు కిలోకు సరాసరి ధర రూ.360 రైతుకు వచ్చేలా చర్యలు చేపట్టాలి

**- పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోతే పొగాకు వేలం కేంద్రాల వద్ద ఆందోళనలు చేపడుతాం**

**- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్**




ఏలూరు, నేటి శుభోదయ ::: వర్జీనియా పొగాకు కిలోకు సరాసరి ధర రూ.360 రైతుకు వచ్చేలా చర్యలు చేపట్టాలని, గిట్టుబాటు ధర కల్పించకపోతే పొగాకు వేలం కేంద్రాల వద్ద ఆందోళనలు చేపడతామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం ఏలూరులోని అన్నే భవనంలో వర్జీనియా పొగాకు గిట్టుబాటు ధర సమస్యలపై ఆయన మాట్లాడారు. ఈనెల 25 నుండి ఏలూరు,తూర్పుగోదావరి జిల్లాల పరిధిలోని వేలం కేంద్రాలలో పొగాకు కొనుగోళ్లు నిరాశాజనకంగా ప్రారంభం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది కిలో పొగాకు ధర రూ.295 గా వేలం ప్రారంభం కాగా ఈ సంవత్సరం రూ.265 గా ప్రారంభించారని, రైతులు మాత్రం రూ.295 గా ప్రారంభించాలని కోరినా కొనుగోలు కంపెనీలు, పొగాకు బోర్డు అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. ప్రస్తుత సీజన్లో రైతులు నాణ్యమైన పొగాకు పండించారని, ఖర్చులు కూడా పెరిగాయన్నారు. పొగాకు రైతుకు పొగబెట్టే ఆలోచనలు విరమించుకోవాలని కోరారు. గిట్టుబాటు ధర కల్పించేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకోవాలని, పొగాకు రైతులతో చర్చలు జరపాలని కోరారు. కిలో వర్జీనియా పొగాకుకు రూ.360 ధర కల్పించకపోతే ఆందోళనలు చేయక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా పొగాకు రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రైతులు చేస్తున్న ఆందోళనలకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు.

## ఏపీ స్టేట్ అండర్ 7 చెస్ ఛాంపియన్‌షిప్ గోడ ప్రతికను ఆవిష్కరించిన

**ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు**




ద్వారకా తిరుమల మార్చి 26 ( నేటి శుభోదయ ప్రతినిధి కోసనం ప్రేమ్ కిరణ్): ద్వారకా తిరుమలలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 4 మరియు 5 తేదీల్లో జరగనున్న ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండర్ 7 ఓపెన్ గర్ల్స్ చెస్ ఛాంపియన్‌షిప్ 2026 కు సంబంధించిన గోడ ప్రతికను గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఈరోజు ఘనంగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమలలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించడం చాలా ప్రతిష్టాత్మకమని కొనియాడారు చిన్న వయస్సు నుండే పిల్లల్లో ఏకాగ్రతను మేధోశక్తిని పెంపొందించడానికి చెస్ వంటి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు పోటీల తేదీలు ఏప్రిల్ 4 మరియు 5 వేదిక ఆర్యవైశ్య కళ్యాణమండపం ద్వారకా తిరుమల ఆంధ్రప్రదేశ్ నిర్వహణ ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఈ టోర్నమెంట్‌లో పాల్గొనబోయే చిన్నారులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు క్రీడాకారులు తమ ప్రతిభను చాటి విజయాలు సాధించాలని ఈ క్రీడా సంబరాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ప్రతినిధులు నిర్వాహకులు కిరణ్ కుమార్ పాలూరి కన్నా సూర్య నాగేశ్వరరావు భయ్యారపు సందీప్ మరియు ఇతర క్రీడా ప్రముఖులు నిర్వాహకులు పాల్గొన్నారు టోర్నమెంట్ విచారణ కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 91 80199 92505

## రౌతు పండు జీవితం నేటి యువతకు ఆదర్శం

**జగ్గంపేట కాంగ్రెస్ ఇంచార్జ్ మరోతి శివ గణేష్.**




గోకవరం-నేటిసుబోదయ.: గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రౌతు పండు జీవితం స్థానిక యువతకు ఆదర్శమని జగంపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ అన్నారు. పండు మృతి పట్ల శివ గణేష్ సంతాపం తెలియజేసారు. గురువారం గోకవరంలోని పండు కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పండుతో ఉన్న పరిచయాన్ని గుర్తు చేసారు. జర్నలిస్టుగానే కాకుండా, మంచి ఆదర్శ భావాలు ఉన్న వ్యక్తిగా పండు తామందరితో మెలిగే వారని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ, పరిష్కార మార్గాలను కూడా సూచించేవారన్నారు. పండు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ కొండా శ్రీను, జగ్గంపేట బ్లాక్ టు అధ్యక్షులు బొల్లం బాపిరాజు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు గంప కొండబాబు యాదవ్, గోకవరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎగుపాటి మహేష్ పాల్గొన్నారు.



## వంట గ్యాస్, పెట్రోల్ కు ఎటువంటి కొరతా లేదు

**: ప్రజలెవ్వరూ ఆందోళన చెందవద్దు**

**- ప్రజల అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయి**

**- వంట గ్యాస్ సరఫరాపై గట్టి నిఘా పెట్టాలి బ్లాక్ మార్కెట్ కు తరలించే వారిపై కేసులు నమోదు చేయండి**

**- పీఎన్ జి గ్యాస్ వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కలిగించాలి**

**- నిత్యాన్నదానం నిర్వహించే దేవాలయాలు, సంక్షేమ వసతి గృహాలకు పి ఎన్ జి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**- జిల్లాలో గ్యాస్, పెట్రోల్ సరఫరాపై అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష**

ఏలూరు, నేటి శుభోదయ ::: జిల్లాలో వంట గ్యాస్, పెట్రోల్ కు ఎటువంటి కొరతా లేదని ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం జిల్లాలో గ్యాస్, పెట్రోల్ సరఫరాపై అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి కొరతా లేదని, ప్రజల భవిష్యత్తు అవసరాలకు కూడా సరిపడా గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు.




జిల్లాలో గృహ వినియోగదారులకు సంబంధించి వంట గ్యాస్ రోజుకు సగటున 10 వేల వరకు బుకింగ్స్ నమోదవుతున్నాయని, వాటికి నిర్ణయించిన సమయంలోగా అందిస్తున్నామన్నారు. అదేవిధంగా పెట్రోల్, డీజిల్ కూడా ప్రజల అవసరాల మేరకు నిల్వలు ఉన్నాయన్నారు. గ్యాస్ బుక్ చేసుకున్నవారికి ఎక్కువ రోజులు వేచిఉండకుండా నిర్ణీత సమయంలోగా గ్యాస్ సరఫరా చేసేలా గ్యాస్ ఏజెన్సీస్ చర్యలు తీసుకోవాలన్నారు. పి ఎన్ జి గ్యాస్ కనెక్షన్ చాలా తక్కువ ఖర్చుతోనే ఏర్పాటు చేసుకోవచ్చని, జిల్లాలో పైపు లైన్ ద్వారా నాచురల్ గ్యాస్ సరఫరా పై ప్రజలకు విస్తృతమైన అవగాహన కలిగించి గృహ, వాణిజ్య అవసరాలకు పి ఎన్ జి గ్యాస్ కనెక్షన్ల ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నిత్యాన్నదానం నిర్వహించే దేవాలయాలు, సంక్షేమ వసతి గృహాలకు గ్యాస్ కొరత లేకుండా చూడాలని, పి .ఎన్ .జి. గ్యాస్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కొంతమంది దురుద్దేశ్యపూర్వకంగా సోషల్ మీడియా ద్వారా గ్యాస్, పెట్రోల్ కొరత ఉందని వదంతులను వ్యాప్తి చేస్తున్నారని, వాటిని నమ్మవద్దని, అవసరానికి మించి గ్యాస్, ఆయిల్ కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్యాస్, పెట్రోల్, డీజీల్ కొరత ఉన్నదంటూ వదంతులు వ్యాప్తి చేసేవారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రస్తుత సమయంలో గృహ వినియోగ గ్యాస్ వాణిజ్య అవసరాలకు మరలకుండా పటిష్టమైన నిఘా పెట్టాలని, బ్లాక్ మార్కెట్ చేసే ఏజెన్సీలపై కేసులు నమోదు చేయాలన్నారు. పెట్రోల్, డీజిల్ కూడా ప్రజల అవసరాల మేరకు నిల్వలు ఉన్నాయని, ఎటువంటి ఆందోళనకు గురికావద్దని ప్రజలకు అధికారులు తెలియజేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ బి.వినూత్న, జిల్లా పౌర సరఫరాల అధికారి డి.వి. విలియమ్స్, జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరామమూర్తి, ఇండియన్ ఆయిల్, భారత్ , హిందూస్తాన్ పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు మహేష్, సందీప్, సూర్య, గ్యాస్ ఏజెన్సీస్ అసోసియేషన్ ప్రతినిధి బ్రహ్మానందం, పెట్రోల్ బంక్ యాజమాన్యాల అసోసియేషన్ ప్రతినిధి స్వర్ణ శేఖర్, పి ఎన్ జి ఏజెన్సీలకు సంబంధించి గోదావరి గ్యాస్ పైప్ లైన్ , మేఘా గ్యాస్ పైప్ లైన్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం- 14కు మంది సజీవదహనం

**మార్కాపురం బస్సు ప్రమాద ఘటనలో 14 కు పెరిగిన మృతుల సంఖ్య**

**- ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ఉన్నారని సమాచారం**

**- ప్రైవేటు బస్సు హరేకృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించిన అధికారులు**

అమరావతి, హైదరాబాద్, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, “నేటి శుభోదయ “ అమరావతి, హైదరాబాద్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేట్ బస్సు-ఢీకొన్న ఈ ప్రమాదంలో 14 మంది సజీవదహనమవ్వగా 15 మందికి గాయాల య్యాయి. ప్రమాద జరిగిన సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారని సమాచారం. క్షతగాత్రులను మార్కాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పలకల క్వారీల వద్ద టిప్పర్ - ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు దగ్ధమయ్యాయి. ప్రైవేటు ట్రావెల్స్ బస్సు తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల నుంచి పామూరు వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. ప్రైవేటు బస్సు హరేకృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా అధికారులు గుర్తించారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నారు. వీరు కనిగిరి, పామూరు వాసులుగా గుర్తించారు. 3 అగ్నిమాపక వాహనాలతో ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకుని వచ్చారు. మంటలు చెలరేగిన వెంటనే బస్సు నుంచి 10 మంది ప్రయాణికులు హుటాహుటిన దిగిపోయారు. ప్రమాదం అనంతరం ఘటనాస్థలిని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన కారణాలను ఎమ్మెల్యే అధికారులతో కలిసి ఆరా తీశారు. అదే విధంగా క్షతగాత్రులను తక్షణమే వైద్యసేవలకు తరలించేందుకు సహాయక చర్యలను అధికారులు ముమ్మరం చేశారు.ప్రమాదానికి బస్సు కండిషన్ సరిగా లేకపోవడమే కారణమని ప్రయాణికులంటున్నారు. ఇదే విషయాన్ని బస్సు డ్రైవర్తో మాట్లాడినట్లు ప్రయాణికులు చెబుతున్నారు. అంతేకాకుండా యర్రగొండపాలెం వద్ద గంటసేపు బస్సును నిలిపివేసి సిబ్బంది మరమ్మతులు చేశారన్నారు. ఇదిలావుంటే ప్రమాద సమయంలో బస్సు స్టీరింగ్ స్ట్రక్ అయిందని డ్రైవర్ చెబుతున్నారు. దీనిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.బుధవారం సాయంత్రం 5.30 గంటలకు తెలంగాణలోని జగిత్యాల నుంచి పామూరుకు బస్సు బయల్దేరింది. ఈ క్రమంలో చీమకుర్తి నుంచి కంకర్ లోడ్‌తో మార్కాపురం వైపు టిప్పర్ వస్తుండగా ఉదయం 6 గంటల సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రస్తుతం మృతదేహాలను బస్సు నుంచి ఒక్కొక్కటిగా పోలీసులు బయటకు తీస్తున్నారు. ఇప్పటివరకు 13 మృతదేహాలను బస్సు నుంచి బయటకు పోలీసులు తీశారు. మార్కాపురం బస్సు ప్రమాదంలో 13 మంది సజీవదహమవ్వగా మృతుల్లో పెదారికట్లకు చెందిన అంబటి అనిల్, అంబటి లియో, కనిగిరి మండలం చల్లగిరిగలకు చెందిన తమ్మిశెట్టి పిచ్చమ్మ, తమ్మిశెట్టి రుక్మిణి, కనిగిరి మండలం తింగారెడ్డిపల్లికి చెందిన ఉప్పు రమాదేవి, బత్తుల పద్మ, కనిగిరి మండలం తోకంచికి చెందిన ముత్తంగి వెంకటేశ్వర్లు, పొదిలి మండలం ఉన్నగురువాయపాలెం వాసులు నర్సింగ్ ప్రభావతి, నర్సింగ్ క్షేత్ర, కనిగిరి మండలం పనుగోడుకు చెందిన దేవాండ్ల రామయ్య, అదే విధంగా బుచ్చి మండలం మంగళకట్టకు చెందిన జయరామయ్యలుగా అధికారులు గుర్తించారు.

**- ఒంగోలు జీజీహెచ్ కు తరలింపు**

బస్సు ప్రమాద క్షతగాత్రులను ప్రస్తుతం మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందిస్తుండగా మెరుగైన వైద్యం కోసం ఒంగోలు జీజీహెచ్కు తీసుకొని వచ్చారు. ఒంగోలు జీజీహెచ్కు 12 మందిని వైద్యం అందిస్తున్నారు. ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్న క్షతగాత్రులను జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి పరామర్శించారు. రిమ్స్ ఆస్పత్రి సూపరింటెండెంట్ను క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణతో వైద్యం అందించి వీలైనంత త్వరగా కోలుకునే విధంగా చూడాలని డాక్టర్లకు కలెక్టర్ సూచించారు.

**- మృతులకు రూ.5 లక్షల పరిహారం**

మార్కాపురం జిల్లా రాయవరం బస్సు ప్రమాదంపై కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. మృతులకు కేబినెట్లో మంత్రులంతా సంతాపం తెలిపి, బాధిత కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున, గాయపడినవారికి రూ.2 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అంతేకాకుండా బాధితులకు అందుతున్న వైద్యాన్ని పర్యవేక్షించాలని మంత్రులు, అధికారులకు ఆదేశించారు. ప్రమాదాల నివారణ, ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్అండ్‌బీ, రవాణా శాఖ, పోలీసు, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

**- సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

మార్కాపురం జిల్లా, రాయవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్-ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదస్థలం నుంచి సీఎంతో ఎస్పీ ఫోనులో మాట్లాడారు. ప్రమాద వివరాలను చంద్రబాబుకు జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ హర్షవర్ధన్‌రాజు సవివరంగా తెలిపారు. ఆపై గాయపడిన వారికి అందుతున్న వైద్య సాయంపై ముఖ్యమంత్రి సమాచారం తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన మరో 20 మందిని తక్షణమే వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని జిల్లా పోలీసు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్న సమాచారంపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

## దక్షిణ అయోధ్య భద్రాద్రిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ఖమ్మం, భద్రాచలం, నేటి శుభోదయ ::: భక్త రామదాసు నిర్మించిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం “దక్షిణ అయోధ్య”గా ప్రసిద్ధి చెందినదని, ఈ పవిత్ర క్షేత్రానికి దేశ విదేశాల నుంచి భారీగా భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత అండ్ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు.గురువారం భద్రాచలంలోని మిథిలా స్టేడియంలో నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణం, మహా పట్టాభిషేకం ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించేందుకు విచ్చేయనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, వీఐపీలు, వివిఐపీలు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని మంత్రి ఆదేశించారు.శుక్రవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు స్వామివారి కల్యాణం, 28వ తేదీన అదే సమయాల్లో మహా పట్టాభిషేకం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.351 కోట్లను మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. స్వామివారి కల్యాణం అనంతరం ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధితోపాటు భద్రాచలం పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.భక్తులకు మరింత సౌకర్యం కల్పించేందుకు రహదారులు, రైల్వే, నదీ మార్గాల అభివృద్ధిపై చర్యలు తీసు కుంటున్నామని, అమరావతిజగదల్పూర్ మధ్య రవాణా సౌకర్యాల విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. భద్రాచలాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.గోదావరి వరదలను దృష్టిలో ఉంచుకొని కరకట్టల ఎత్తు పెంపు, ఘాట్‌ల నిర్మాణం, రెండో పీట నిర్మాణం వంటి పనులు




చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో భక్తుల రాకను మరింత సులభతరం చేసే దిశగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.అనంతరం భద్రాచలం అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికల ఫోటోలను మంత్రి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఎస్పీ రోహిత్ రాజ్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం మిథిలా స్టేడియం వద్ద జిల్లా కలెక్టర్ అంకిత్ సెక్టార్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తలంబ్రాల కౌంటర్లు, ప్రసాదాల కౌంటర్లు, పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వైద్య సదుపాయాలు వంటి అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.సెక్టార్ అధికారులు, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎక్కడైనా లోపాలు గమనించిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ స్పష్టం చేశారు.శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.



## తాడిపత్రి ఆలయాలకి పర్యాటక వలయంతో మహర్దశ



తాడిపత్రి మార్చి 26 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక:అనంతపురం జిల్లా ఆలయ పట్టణమైన తాడిపత్రికి పర్యాటకపరంగా మహర్దశ పట్టనుందని తాడిపత్రి పురపాలక తాజా మాజీ అధ్యక్షులు జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రకటించారు. సుమారు 250 కోట్ల తో పర్యాటక అభివృద్ధికి ప్రాథమిక నివేదిక సిద్ధమైందని ఆ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపి కార్యాచరణను అమలు చేస్తామని ఆయన చెప్పారు. తాడిపత్రిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి సన్నిధి మరియు శ్రీ చింతల వెంకటరమణ స్వామి గుడి ప్రధాన ఆకర్షణగా తాడిపత్రి పర్యాటక వలయాన్ని రూపొందిస్తున్నామని అందుకు సంబంధించి ఒక ప్రాథమిక నివేదిక తయారైందని వెంకటరమణ స్వామి సన్నిధిలో జరిపిన పూజల అనంతరం తెలిపారు. శ్రీ బుగ్గ రామలింగేశ్వర ఆలయం వద్ద సౌండ్ అండ్ లైట్ షో, వెంకటరమణ స్వామి సన్నిధి సమీపంలో లేజర్ షో, పురావస్తు శాఖ ప్రదర్శనశాల, ధార్మిక సదస్సు మందిరం, ఆలూరు కోన వంటి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంలో పర్యాటక వలయం ఒక గొప్ప పాత్ర పోషించనుందని జెసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. పర్యాటక వలయం ప్రాథమిక నివేదికను శ్రీ వెంకటరమణ స్వామి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పర్యాటక నిపుణుడు మరియు చరిత్రకారుడు మైనాస్వామి మాట్లాడుతూ పర్యాటక వలయం అమలు జరిగిన తర్వాత తాడిపత్రి మరియు పరిసర ప్రాంతాల రూపురేఖలు సమూలంగా మారిపోతాయని, ఈ ప్రాంత ఆర్థిక అభివృద్ధి కూడా వేగంగా జరుగుతుందని వివరించారు. పర్యాటక వలయం నివేదిక తయారు చేయడానికి తనకు అవకాశం కల్పించిన ప్రభాకర్ రెడ్డికి మరియు ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రమోహన్,చరిత్ర పరిశోధకుడు పెనుకొండ శ్రీధర్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు...

## రైతన్నల సంక్షేమమే లక్ష్యం, మరింత అంకితభావంతో పనిచేస్తా

**మంత్రి అచ్చెన్నాయుడు**

**- ప్రజాభివృద్ధే లక్ష్యంగా సుదీర్ఘ సేవ, అచ్చెన్నపై సీఎం ప్రశంసల వర్షం**

**- సచివాలయంలో సీఎం చంద్రబాబు , మంత్రి లోకేష్ సమక్షంలో మంత్రి అచ్చెన్న పుట్టినరోజు వేడుకలు**

**- సీఎం చంద్రబాబు ఆశీస్సులు నాకు మరింత బాధ్యతను పెంచాయన్న మంత్రి అచ్చెన్న**



అమరావతి, నేటి శుభోదయ ::: వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పుట్టినరోజు సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో సీఎం ఛాంబర్‌లో మంత్రుల సమక్షంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా కేక్ కట్ చేయించి మంత్రి అచ్చెన్నాయుడికి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే యువనేత, మంత్రి నారా లోకేష్ సమక్షంలో క్యాబినెట్ మంత్రులంతా కలిసి కేక్ కట్ చేసి మంత్రి అచ్చెన్నాయుడికి తినిపిస్తూ ఆత్మీయ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అచ్చెన్నాయుడు చేసిన కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. సుదీర్ఘకాలంగా ఎమ్మెల్యేగా ప్రజల అభ్యున్నతికై నిత్యం ఆలోచిస్తూ, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఆయా శాఖల అభివృద్ధికి పాటుపడి రాష్ట్ర పురోగతికి బాటలు వేసిన నాయకుడిగా ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రాష్ట్ర క్యాబినెట్ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సమక్షంలో తన జన్మదిన వేడుకలు జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.



ముఖ్యమంత్రి తనపై ప్రత్యేక వాత్సల్యంతో స్వయంగా కేక్ కట్ చేయించి ఆశీర్వదించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన యువనేత నారా లోకేష్, మంత్రివర్గ సహచరులు, ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి ఆత్మీయత, ఆశీస్సులు తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, రైతన్నల సంక్షేమం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## బాలుడి కిడ్నాప్ కేసు విషాదాంతం

**-అయినవాడే కాలయముడైనా సందర్భం**

**-బావే బావమరిదిని చంపిన వైనం**



రాళ్లగుట్టవలో బాలుడి మృతదేహం

యాడికి మార్చి 26 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కోన ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఐదేళ్ల బాలుడు హేమచంద్ర కథ విషాదాంతమైంది. నిన్న కిడ్నాప్‌కు గురైన చిన్నారి.. నేడు శవమై కనిపించడం స్థానికంగా పెను కలకలం రేపుతోంది. అల్లారుముద్దుగా పెరగాల్సిన బాలుడిని సొంత బావనే పొట్టనబెట్టుకున్నాడనే ఆరోపణలు విస్తుగొలుపుతున్నాయి.ఐదేళ్ల బాలుడు హేమచంద్ర ఇక లేడన్న వార్త ఆ కుటుంబాన్ని కలిచివేస్తోంది. బుధవారం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటూ కనిపించకుండా పోయిన బాలుడు గురువారం ఉదయం కుందనకోట గుట్టల్లో విగతజీవిగా పడి ఉండటం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.అయితే ఈ హత్యకు సర్వేశ్ అనే వ్యక్తి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. బాలుడికి వరుసకు బావ



అయ్యే సర్వేశ్ డబ్బు కోసం ఆశపడి ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు అనుమానిస్తున్నారు. బాలుడిని కిడ్నాప్ చేసి, ఆపై ఎక్కడ దొరికిపోతానో అన్న భయంతో అత్యంత క్రూరంగా హతమార్చినట్లు తెలుస్తోంది.విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ జగదీశ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్ సహాయంతో వివరాలు సేకరించారు. నిందితుడు సర్వేశ్ ను ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. “నా బిడ్డను నాకు కాకుండా చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి“ అంటూ బాలుడి తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనతో కోన ఉప్పలపాడు గ్రామస్తులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు...

# జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు నూతన పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి

**- ఫుడ్ ప్రాసెసింగు యూనిట్ల స్థాపనకు సంబంధిత అనుమతులు నిర్ణీత కాలంలో జారీ చెయ్యాలి**

**సేంద్రియ విధానంలో సాగుచేసిన ఉత్పత్తులకు బ్రాండింగ్ ఇమేజీతో పాటు మార్కెటింగు సౌకర్యం కల్పించాలి**

**- జిల్లా సమగ్ర అభివృద్ధికి నూతన పెట్టుబడి దారులను ఆకర్షించేలా అధికారులు మనస్సు పెట్టి పనిచేసి లక్ష్యాలను అధిగమించాలి**

**- జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశంలో అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష**

ఏలూరు, నేటి శుభోదయ ::: జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో గురువారం జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి ) సమావేశంలో సంబంధిత శాఖలు అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా. యం.జె.అభిషేక్ గౌడ, సంబంధిత శాఖలు అధికారులతో కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జిల్లాలో పరిశ్రమలు ప్రగతిని,గత మాసంలో జరిగిన జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలుపై జరిగిన ప్రగతిని, పెండింగ్లో ఉన్నవి, భవిష్యత్తు కార్యాచరణను మండలాలు, శాఖలు వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో కోకో సిటీని పెదవేగి మండలం రామసింగవరంలో ఏర్పాటుచేసేందుకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందన్నారు. 173 ఎకరాల్లో క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం చేస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని సూచించారు. జిల్లా గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమలు, ఫుడ్



ప్రాసెసింగు యూనిట్లు మరింత ఎక్కువగా స్థాపించుటకు ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. గిరిజన తండాల్లో యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెంచి గిరిజన కుటుంబాలకు ఆర్థికంగా బలోపేతం చెయ్యాలని అన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు లక్ష్యం 168 కాగా వివిధ , 85 ఏర్పాటు చేయడం జరిగిందని, మిగిలినవి ఈ నెల చివరినాటికి పూర్తి చెయ్యాలని సూచించారు. ఆయా బ్యాంకులకు స్వయంగా వెళ్ళి సంప్రదించి రుణాలు మంజూరు చేయించాలని అన్నారు. చింతలపూడి నియోజవర్గంలోని ఇండస్ట్రియల్ పార్కులో రోడ్డులు, డ్రైనేజీలు పూర్తయ్యాయని మిగతా పనులు వారం రోజుల్లో పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ఏలూరు నియోజకవర్గంలో భూసేకరణ పూర్తి చేసి, వారం రోజులు లోపుగా పనులు మొదలు పెట్టాలని సూచించారు. పోలవరం నియోజకవర్గంలో భూమి లెవెలింగు పనులు పూర్తి చెయ్యాలని, దెందులూరు నియోజకవర్గంలో భూములు ఇచ్చిన రైతులకు భూమి పరిహారం మంజూరుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉంగుటూరు నియోజక వర్గంలో భూములు ఇచ్చిన రైతులకు భూమి పరిహారం మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నూజివీడు నియోజకవర్గంలో డిపట్టాదారులతో జిల్లా జాయింటు కలెక్టరు అధ్యక్షతన సమావేశం నిర్వహించి, భూ పరిహారాన్ని నిర్ణయించాలని అన్నారు. కైకలూరు నియోజక వర్గంలో పశువర్ధక శాఖ నుండి క్లియరెన్స్ కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరిగిందని, మంజూరు ఉత్తర్వులు రాగానే ఏపిఐఐసి అప్పగించాలని సూచించారు.సింగిల్ విండో పథకం ద్వారా త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని, అవసరాన్ని బట్టి ఒక్క రోజులోనే అనుమతులు మంజూరు చేసి ప్రతి యూనిట్ ను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఋణాలు మంజూరులో ప్రత్యేక దృష్టి సారించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న రుణాలను క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు, టూరిజం, వ్యవసాయ అనుబంధ రంగాలు, ఆక్వా రంగాలలో నూతన వరవడులు గుర్తించి ప్రైవేటు పెట్టుబడులు దారులను మరింత ఆకర్షించేలా జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రైవేటు పెట్టుబడిదారులను ఆహ్వానించి ప్రభుత్వం నుండి వారికి కావలసిన సౌకర్యాలు, సహాయం అందించడం కోసం వారితో సమావేశాలు ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేసి, మంచి ప్రగతిని సాధించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమలు కేంద్ర జియం ఆర్.వెంకటరావు, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా, ఏపి ఐఐసి జోనల్ మేనేజరు కె.బాబ్జీ, గ్రౌండు వాటరు డిడి పైలా కోదండరామ్, ఏపి యంఐపి పిడి డా.యస్. రామ్మోహన్,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజానాయక్, జిల్లా అగ్నిమాపకదళ అధికారి సి.హెచ్. రత్నబాబు, జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి యస్. బి.శేఖరు, జిల్లా మత్స్య శాఖ డిడి బి.రాజ్ కుమార్, జిల్లా పరిశ్రమలు తనిఖీ అధికారి కె.కృష్ణమూర్తి, డిఆర్డిఏ పిడి టి.వి.విజయలక్ష్మి, జిల్లా పంచాయతీశాఖ అధికారి కె.అనురాధ, జిల్లా స్కిల్ డెవలప్మెంటు అధికారి యన్.జితేంద్రబాబు, సెట్ వేల్ సిఇవో కె.యస్.ప్రభాకర రావు, యల్డియం డి.నీలాద్రి, సంబంధిత శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు మానుకోండి

**డ్రైవర్స్ కాలనీ ఇళ్ల పట్టాలను రద్దుచేసి పేదల కడుపు కొట్టకండి**

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోట నరసింహం**



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం.సర్వే నెంబర్ 196/2 లో 4. 72 సెంట్లు విస్తీర్ణంలో ఆనాడు 2010/ 2011 సంవత్సరంలో నేను మంత్రిగా ఉండగా డ్రైవర్స్ కాలనీలో పేద డ్రైవర్స్ కు, విలేకరులకు, ఆశ వర్కర్లకు ,హెచ్ఐవి పేషెంట్లకు ,హిజ్రాలకు ,బడుగు బలహీన వర్గాలకు, ఇళ్ల పట్టాలను ఇవ్వడం జరిగిందని తెలిపారుఅయితే ఈనాటి తెలుగుదేశం నాయకులు వారి యొక్క కార్యకర్తలకు అనగా 17 మంది తెలుగుదేశం క్లస్టర్ ఇన్చార్జి లకు, 13 మంది మహిళా శక్తి ప్రచార కార్యకర్తలకు, ఒక నాయకుడు సిఫారసుతో ఐదు స్థలాలు, మరో నాయకుడు సిఫారసుతో 5 స్థలాలు గా విభజించి మొత్తం 40 సైట్లను వారి యొక్క కార్యకర్తలకు అనిర్దిష్టంగా ఈ రోజున ఇవ్వడం జరుగుతుందని దుయ్యబట్టారు గతంలో మీరిచ్చిన స్థలాలను నేను క్యాన్సిల్ చేయించారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు దానిని మీరు మానుకోవాలని వాస్తవాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని, నేను క్యాన్సిల్ చేయించినట్లైతే ప్రజలలో ఆనాడే సోషల్ మీడియా కావచ్చు టెలివిజన్ ప్రచారాల ద్వారా పేపర్ల ద్వారా అనేక వ్యతిరేకతలు జరిగి ఉంటాయని వాటిని కూడా మీరు సాక్షా ఆధారాలతో బయటపెట్టాలని అన్నారు. అదేవిధంగా ఈనాటికి డ్రైవర్స్ కాలనీలో సరైన మౌలిక సదుపాయాలు లేని కారణంగా గృహాలు నిర్మించుకోలేక పోయారని ఇప్పటికైనా మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి వారికి సరైన మౌలిక సదుపాయాలు సమకూర్చి ఆ పేదవారు గృహాలు కట్టుకునే విధంగా చేయండి అని అన్నారు లిఒక పక్కన స్థానిక శాసనసభ్యులు పంచి పెడతా అంటుంటే, మరో ప్రక్కన తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు కూడా పంచ్చేస్తాను ఇచ్చేస్తాను అని అనడం హాస్యాస్పదంగా ఉందని, స్థలాలు పంచి పెట్టడానికి హూ ఇస్ హి అని , జిల్లా పార్టీ అధ్యక్షులకు అధికారాలు అధికారికంగా చంద్రబాబునాయుడు గారు మీకు ఏమైనా ఇచ్చారా అని ప్రశ్నించారు లిఇప్పటికైనా మీ మనసులు మార్చుకొని పేదలకు అన్యాయం చేయవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీ రాంజీ, సీనియర్ నాయకులు తుల్లా రాము, జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, రాష్ట్ర పబ్లిసిటీ విభాగం రామకుర్తి జగాలు, కాకినాడ జిల్లా సగర సంగం అధ్యక్షులు గుర్రం మహాలక్ష్మి, కాకినాడ జిల్లా సాంస్కృత విభాగం అధ్యక్షులు పెద్దాడ రాజబాబు, కాకినాడ జిల్లా ప్రచార కార్యదర్శి ఓలేటి రాజేశ్వరరావు, కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి వరుపుల సూరిబాబు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కరుటూరు వీర్రాజు, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్, జగ్గంపేట నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు కాపవరపు రమణ, జగ్గంపేట మండలం ఉపాధ్యక్షుడు భూమడి గణపతిరావు, జగ్గంపేట మండలం జనరల్ సెక్రెటరీ సప్ప రఘు, నక్కరాజు వీరబాబు, జగ్గంపేట మండలం వాలంటరీ విభాగం అధ్యక్షుడు శరకణం అచ్చి రాజు, చింతా భద్రరావు, బొంద్రు అమృతరావ్, నకిరెడ్డి ప్రసాద్, గొంతెన వీరబాబు, రెడ్డి భాను, వీరాబత్తుల జగన్, సబస్టియన్ రాజు, తదితర గ్రామ, మండల, నియోజకవర్గ ,జిల్లా, కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు

# పారిశ్రామికవేత్తలుగా వడ్డెర్లు

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**-వడ్డెర సామాజిక వర్గీయులకు ఆర్థిక, సామాజిక భరోసే మా లక్ష్యం**

**-వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజుల్లో 15 శాతం కేటాయింపులు**

**-సీనరేజీలో 50 శాతం మినహాయింపు బిల్లుకు కేబినెట్ లో ఆమోదం**

**-ఈ బిల్లుతో వడ్డెర్లకు ఆర్థిక మేలు అంటూ మంత్రి సవిత హర్షం**

**-సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కు, మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు**



అమరావతి, మార్చి 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) వడ్డెర్లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, వారిని ఆర్థికంగా మేలు చేయడమే సీఎం చంద్రబాబు సంకల్పమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దీనిలో భాగంగానే వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయింపుల్లో 15 శాతం మేర రిజర్వేషన్లు కల్పిస్తున్నామన్నారు. సీనరేజీలో 50 శాతం మినహాయింపు ఇవ్వడానికి కూడా కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో గురువారం జరిగిన కేబినెట్ భేటీలో మంత్రిమండలి బిల్లు కూడా ఆమోదించిందని తెలిపారు. ఎన్నికల ముందు యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీని నెరవేర్చడంపై హర్షం వ్యక్తంచేశారు. మాటల నిలబెట్టుకున్నందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ముందు మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నిర్వహించారని, ఆ సమయంలో వడ్డెర సామాజిక వర్గీయులు ఆయన్ని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారన్నారు. రాళ్లు కొట్టడం, మట్టి పనులు చేసుకోవడం తమ జీవనోపాధిని, ప్రభుత్వ ఆధీనంలోని కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కల్పిస్తే తాము గౌరవప్రదంగా జీవనం సాగిస్తామని మంత్రి లోకేశ్ కు అప్పట్లో వినతిపత్రం అందజేశారు. వడ్డెర సామాజిక వర్గీయులు వినతికి సానుకూలంగా స్పందించిన లోకేశ్, తాము అధికారంలోకి రాగానే తప్పకుండా న్యాయం చేస్తామని అప్పట్లో భరోసా ఇచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో భేటీ అయిన మంత్రిమండలి సమావేశంలో మైనింగ్ లీజుల్లో వడ్డెర సొసైటీలకు 15 శాతం మేర రిజర్వేషన్లు కేటాయిస్తూ మంత్రిమండలి ఆమోదం తెలిపడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. సీనరేజీలో కూడా 50 శాతం ఫీజు మినహాయించాలని ఆ బిల్లులో ఉందన్నారు. ఎన్నికల హామీని నెరవేర్చినందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. మైనింగ్ లీజుల్లో కేటాయింపులు, సినరేజీ మినహాయింపులపై కూటమి ప్రభుత్వం త్వరలోనే జీవో జారీచేయనుందని వెల్లడించారు. త్వరలో ప్రారంభం కాబోయే ఆదరణ 3.0 పథకంలో వడ్డెర్లకు ప్రాధాన్యమివ్వనున్నామన్నారు. మైనింగ్ లో వినియోగించేలా వడ్డెర్లకు ఆధునిక మిషన్లు అందజేయాలని నిర్ణయించామన్నారు. వెనుకబడిన వడ్డెర్లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. అందుకనుగుణంగా మైనింగ్ లీజుల కేటాయింపుల్లో వడ్డెర సొసైటీలకు ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

## పెన్నా కళాశాలలో అంబరాన్ని అంటిన కాలేజీ డే అండ్ ఫేర్ వేల్ సెలెబ్రేషన్స్




యాడికి మార్చి 26 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలోని బోయరెడ్డిపల్లి లో ఉన్న పెన్నా కాలేజీ అఫ్ సిమెంట్ సైన్సెస్ నందు వార్షికోత్సవ మరియు సీనియర్ స్టూడెంట్స్ వీడుకోలు సభను డా. జి. సుమతి, ప్రిన్సిపాల్ అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులు గా హాజరైన ప్రొఫెసర్ జి వెంకటరమణ డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ అనంతపూర్ నుంచి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది.వారు మాట్లాడుతూ 100% ఫలితాలను సాధిస్తున్న కళాశాలకు వంద శాతం ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్న అదాని మేనేజ్మెంట్ కి అభినందనలు తెలిపారు. విలువలతో కూడిన విద్యను అందిస్తున్న ప్రిన్సిపాల్ మరియు సిబ్బందిని కొనియాడారు.



విశిష్ట అథితులు గా హాజరైన క్లస్టర్ హెచ్ఆర్ హెడ్, అదాని సిమెంట్స్ వై. కోటేశ్వరరావు మాట్లాడుతూ కళాశాలలో వంద శాతం ఉద్యోగ అవకాశాల కల్పనకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. మరో విశిష్ట అథితి గా హాజరైన అదాని సిమెంట్ చీఫ్ ప్లాంట్ మేనేజర్ కే.వెంకటస్వామి బోయరెడ్డిపల్లి మాట్లాడుతూ ఉద్యోగ నైపుణ్యాభివృద్ధికి కావలసిన సహకారాన్ని అందించడం తమ భాధ్యత అని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో హెచ్ఆర్, డిపార్ట్మెంట్ హెడ్స్, కళాశాల లెక్చరర్స్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది...

## నక్సలైట్లకు 72 గంటల అల్టిమేటం : ఐజీ సుందర్రాజ్



ఖమ్మం, హైదరాబాద్ , నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి , "నేటి శుభోదయ" తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్ ) ::: ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, సామాజిక సంక్షేమం 2026 మార్చి 31 నాటికి దేశం నుండి నక్సలిజాన్ని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువు ఇప్పుడు చాలా దగ్గరపడింది. ఈ గడువును చేరుకోవడానికి కేవలం కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో, బస్తర్లో మావోయిస్టు వ్యతిరేక అణచివేత ఒక కీలక దశకు చేరుకుంటున్నట్లు కనిపిస్తోంది. మావోయిస్టు కమాండర్ పాపారావు లొంగిపోయిన తరువాత, పోలీసులు ఇప్పుడు మిగిలిన నక్సలైట్లపై కఠిన వైఖరిని అవలంబించారు బస్తర్ ఐజీ సుందర్రాజ్ పి, క్రియాశీల మావోయిస్టులకు 48 నుంచి 72 గంటల గడువు ఇచ్చారు. ఇక సమయం చాలా తక్కువగా ఉందని, మీ ఆయుధాలను అప్పగించండి లేదా పరిణామాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండండి అని ఆయన స్పష్టంగా చెప్పారు.బస్తర్లో చురుకైన మావోయిస్టులు కొద్దిమందే మిగిలి ఉన్నారని, వారికి సమయం చాలా తక్కువగా ఉందని ఐజీ సుందర్రాజ్ సూటిగా చెప్పారు. గడువులోగా లొంగిపోవడమే వారికి ఉన్న ఏకైక మార్గమని ఆయన స్పష్టం చేశారు. గడువు ముగిసిన తర్వాత నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ మరింత తీవ్రతరం అవుతుందని, దూకుడుగా మారుతుందని ఆయన హెచ్చరించారు. ముందుకు రాని ఏ మావోయిస్ట్ అయినా భద్రతా దళాల చర్యను ఎదుర్కోవలసి వస్తుందని ఆయన తెలిపారు.బస్తర్ పోలీసుల ఈ అల్టిమేటం, పరిస్థితి ఇప్పుడు "లొంగిపోండి లేదా అంతం"గా మారిందని, అడవిలో దాక్కున్న మావోయిస్టులకు గడిచే ప్రతి గంటా కష్టంగా మారబోతోందని స్పష్టంగా సూచిస్తోంది.

## పెట్రోల్ కొరత కాదు.. అసలు కారణం ఇదే!



విజయవాడ, మార్చి 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ బంకుల వద్ద రద్దీ పెరగడానికి అసలు కారణం చమురు కొరత కాదు, ఆయిల్ కంపెనీలు తమ క్రెడిట్ విధానాన్ని మార్చడమే. గతంలో డీలర్లు అప్పుపై ఇంధనాన్ని పొందే అవకాశం ఉండేది,కానీ ఇప్పుడు అడ్వాన్స్ డబ్బులు చెల్లిస్తేనే ట్యాంకర్లు పంపిస్తున్నారు. పెట్టుబడి లేక కొన్ని బంకులు స్టాక్ తెప్పించలేకపోతున్నాయి. ఇది తెలియని జనం యుద్ధం వల్ల సప్లై ఆగిపోతుందని భయపడి, అనవసరంగా నిల్వ చేసుకుంటున్నారు. దీంతో కృత్రిమ కొరత ఏర్పడి వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

## మహిళా లోకానికి 'విముక్తి' ఎప్పుడు ఐద్వా మహాసభల్లో గళమెత్తిన నేతలు




కూనవరం, మార్చి 26 ( నేటి శుభోదయం):సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న బహుముఖ సవాళ్లు, అణిచివేతపై అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వ ) సమరశంఖం పూరించింది. స్థానిక సీపీఎం కార్యాలయంలో సుధారాణి అధ్యక్షతన జరిగిన ఐద్వా 4వ మహాసభలు మహిళల హక్కుల పోరాటానికి వేదికగా నిలిచాయి.ముప్పేట దాడిలో మహిళా మనుగడఈ మహాసభల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.హెచ్. రమణి మాట్లాడుతూ, నేటి సమాజంలో స్త్రీ మూడు రకాలుగా తీవ్రమైన వివక్షను, వేధింపులను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల మహిళలే ఎక్కువగా నష్టపోతున్నారని ఆమె పేర్కొన్నారు. నిత్యావసర ధరల పెరుగుదల, గ్యాస్ సిలిండర్ ధరల భారం, సురక్షితమైన తాగునీరు అందకపోవడం వంటి సమస్యలు మహిళల రోజువారీ జీవితాన్ని అతలాకుతలం చేస్తున్నాయని విమర్శించారు. సమాజంలో స్త్రీపై నిరంతర లైంగిక దాడులు, వరకట్న వేధింపులు, మూఢ విశ్వాసాలు రాజ్యమేలుతున్నాయని మండిపడ్డారు. లింగ వివక్ష కారణంగా మహిళా శక్తిని తక్కువగా అంచనా వేస్తున్నారని, ఇది సామాజిక అభివృద్ధికి ఆటంకమని హెచ్చరించారు.శ్రామిక మహిళగా దోపిడీ: పని ప్రదేశాల్లో సమాన పనికి సమాన వేతనం దక్కకపోవడమే కాకుండా, లైంగిక వేధింపులు కూడా మహిళా కార్మికులను వేధిస్తున్నాయని రమణి ఆరోపించారు రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోసం మద్యం దుకాణాలను పెంచడం వల్ల పేద కుటుంబాల ఆదాయం హారతి కర్పూరంలా కరిగిపోతోందని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బెల్ట్ షాపుల వల్ల గ్రామీణ మహిళలు కటిక పేదరికంలోకి నెట్టబడుతున్నారని, డ్వాక్రా మహిళలకు '0' వడ్డీ రుణాలు అందకపోవడం, నెలకు రావాల్సిన రూ. 1500 ఆర్థిక సాయం అందకపోవడంతో మహిళలు ఆర్థికంగా కుంగిపోతున్నారని వారు వివరించారు.ప్రస్తుత ప్రపంచ యుద్ధ వాతావరణం మరియు కేంద్ర ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, ఇది సామాన్య మహిళకు అగ్నిపరీక్షగా మారిందని సభ అభిప్రాయపడింది. కేంద్రం తక్షణమే స్పందించి దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే మహిళల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని హెచ్చరించారు.మహిళలపై దాడులు అరికట్టి, వారికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యం." - సి.హెచ్. రమణి, ఐద్వా నేతఈ మహాసభలో పోలవరం జిల్లా కమిటీ సభ్యులు రమాదేవి, ప్రసన్న, గుండం బుచ్చమ్మ, సత్యవతి మరియు పెద్ద సంఖ్యలో మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు

# గుడివాడ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ సహకారం అందించాలి

**-ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించిన ఎమ్మెల్యే రాము**

**-స్మశాన వాటికలు,ప్రజా సమస్యలపై అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే**

**అదనపు స్థలాలు సేకరించి...స్మశాన వాటికల సమస్య పరిష్కారానికి చర్యలు:ఎమ్మెల్యే రాము**

**-పైప్ లైన్ల లీకేజీ, డ్యామేజీల మరమ్మత్తులపై దృష్టి పెట్టండి.**

**-అభివృద్ధి పనులకు ఆక్రమణలు అడ్డం వస్తే... తొలగింపు తప్పదు**



గుడివాడ మార్చి 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడివాడ పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పేరిట ఏ ఒక్కరిని ఇబ్బంది పెట్టే ఉద్దేశం తమకు ఎంత మాత్రం లేదని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పారు.గుడివాడ పట్టణ అభివృద్ధి మరియు,ప్రజా సమస్యలపై పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే రాము సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై అంశాల వారీగా సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ స్పెషలాఫీసర్,ఆర్డీవో బాలసుబ్రమణ్యం, కమిషనర్ మనోహర్ ఇతర అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు.పట్టణంలో పైపులైన్ల లీకేజీలు, డ్యామేజీల మరమ్మత్తులపై అధికారులు దృష్టి పెట్టి పెట్టాలన్నారు.గుడివాడ కార్ల స్టాండ్ రోడ్డు, ఆర్టిఓ కార్యాలయరోడ్డు అభివృద్ధితో పాటుగా ఎండ్ టూ ఎండ్ విస్తరణపై అధికారులతో చర్చించారు. త్వరలో నిర్మాణం చేపట్టనున్న గుడివాడ ఓల్డ్ బైపాస్ రోడ్డును ప్రభుత్వ రికార్డులకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని, రహదారి నిర్మాణంలో రాజీ పడవద్దని అధికారులకు చెప్పారు. అనంతరం పట్టణంలోని స్మశాన వాటికల సమస్యలపై అధికారులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. ప్రధానంగా బేతవోలు, చిన్న పేట స్మశాన వాటికల సమస్యలపై చర్చించారు.సున్నితమైన అంశం కావడంతో అనవసర వివాదాలు లేకుండా సమస్యలు పరిష్కరించాలన్నారు. అత్యధికంగా క్రైస్తవ స్మశాన వాటికల వద్ద సమస్యలు తలెత్తుతున్నాయని అధికారుల వద్ద ఎమ్మెల్యే రాము ప్రస్తావించడంతో సమస్యలకు గల కారణాలను అధికారులు వివరణ ఇచ్చారు. స్మశాన వాటికల అభివృద్ధికి అధికారులతో కూడిన కమిటీ వెయ్యాలని కోర్టు ఆదేశాలు ఉన్నట్లు కమిషనర్ మనోహర్ ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకురావడంతో నిబంధనలకు అనుగుణంగా కమిటీలు వేయాలని స్పష్టం చేశారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ వేసవి సీజన్లో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. ముఖ్యంగా ఈ సీజన్లోనే పట్టణంలోని ప్రధాన డ్రైన్లలో సిల్ట్ తొలగింపు పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. సిల్ట్ తొలగించే క్రమంలో ప్రధాన రోడ్లపై అశుభ్ర వాతావరణం ఏర్పడకుండా చర్యలు చేపట్టామన్నారు.పట్టణ అభివృద్ధి, రోడ్ల నిర్మాణానికి అడ్డుగా ఉన్న ఆక్రమణల తొలగింపు తప్పదని ఎమ్మెల్యే రాము చెప్పారు. తమకు ఎవరిని ఇబ్బంది కలిగించే ఉద్దేశం లేదని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వసతులు ఏర్పాటు చేయడమే తమ లక్ష్యం అన్నారు.ప్రధానంగా పట్టణంలోని పలు క్రైస్తవ స్మశాన వాటికల్లో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపిన ఎమ్మెల్యే, ప్రస్తుతం ఉన్న స్మశానాలకు అనుబంధంగా అదనపు స్థలాలు సేకరించైన సమస్యల పరిష్కరిస్తామన్నారు. మున్సిపల్ ఎం.ఈ ప్రసాద్, డి.ఈ సతీష్ చంద్ర, తాసిల్దార్ కిరణ్, ఎండిఓ విష్ణు ప్రసాద్, వన్ టౌన్ సిఐ శ్రీనివాస్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు లింగం ప్రసాద్ , మజ్జాడ నాగరాజు, చేకూరు జగన్మోహన్రావు, మున్సిపల్ఏ. ఈ లు, ఇతర విభాగాల అధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# ఏపీలో పూర్వీకుల స్థలాల రిజిస్ట్రేషన్‌లో వీడిన చిక్కులు

**-కొత్తగా మార్గదర్శకాలు జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**-ఇకపై రిజిస్ట్రేషన్‌కు రెవెన్యూ శాఖ సర్టిఫికెట్ తప్పనిసరి కాదు**

**-ఏపీలో పూర్వీకుల నుంచి వచ్చిన స్థలాలను ఈజీగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.. పూర్తి వివరాలివే**



విజయవాడ, మార్చి 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఏపీలో పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న వ్యవసాయేతర స్థలాల రిజిస్ట్రేషన్‌కు చిక్కుముడులు వీడాయి. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ స్థలాలను ఈజీగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఇకపై రిజిస్ట్రేషన్‌కు రెవెన్యూ శాఖ సర్టిఫికెట్ అవసరం లేదు. సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే సరిపోతుందని ఏపీ ప్రభుత్వం తెలిపింది.. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారసత్వంగా పూర్వీకుల నుంచి వచ్చే వ్యవసాయేతర స్థలాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈ భూముల రిజిస్ట్రేషన్‌లకు సంబంధించిన వివాదాలకు పరిష్కరించేందుకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయేతర (నాన్ యూఎల్‌బీ) స్థలాలకు సంబంధించి రిజిస్ట్రేషన్‌కు రెవెన్యూ శాఖ సర్టిఫికెట్ తప్పనిసరి కాదని తెలిపారు. అయితే స్థలం యజమానులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని అన్ని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రభుత్వం జారీ చేసిన ఈ మార్గదర్శకాలను అమలు చేయాలని ఆదేశించారు.చాలామందికి వారసత్వంగా పూర్వీకుల నుంచి వ్యవసాయేత భూములు వచ్చాయి. అయితే భూముల రిజిస్ట్రేషన్ చేసేందుకు హక్కు ఉన్నట్లు వీరి ఎలాంటి ఆధారాలు లేవు. అందుకే భవిష్యత్తులో చిక్కులు ఎదురవ్వకుండా రెవెన్యూ అధికారుల నుంచి యాజమాన్య హక్కు ఉన్నట్లుగా పొజిషన్ సర్టిఫికెట్ తీసుకురమ్మని రిజిస్ట్రార్లు అడుగుతున్నారు. అయితే రెవెన్యూ శాఖ నుంచి సర్టిఫికెట్ తీసుకోవడం ఇబ్బంది అవుతోంది. అందుకే ఈ ఇబ్బందులకు పరిష్కారంగా, వివాదాలను నివారించేందుకు ప్రభుత్వం కొత్తగా మార్గదర్శకాలను జారీ చేసింది.అంతేకాదు ఈ భూముల (గ్రామీణ ప్రాంతాల్లో పూర్వీకుల నుంచి సంక్రమించిన వ్యవసాయేతర స్థలాలు) రిజిస్ట్రేషన్ సమయంలో ఇంకో సూచన చేశార. అంతేకాదు ఈ ఆస్తి వారసత్వంగా వచ్చిందని, ఇతరులకు హక్కు లేదని, నిషేధిత జాబితా (22ఏ)లో లేదని కచ్చితంగా డాక్యుమెంట్‌లో స్పష్టంగా ప్రస్తావించాలి. రిజిస్ట్రేషన్ చేయబోయే స్థలానికి పూర్తి హక్కుదారు తామేనని సెల్ఫ్ డిక్లరేషన్ కచ్చితంగా ఇవ్వాల్సిందే. ఒకవేళ రిజిస్ట్రేషన్ సమయంలో తప్పుడు సమాచారం ఇచ్చినట్లు తేలితే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటారని ప్రభుత్వం హెచ్చరించింది. అంతేకాదు రిజిస్ట్రార్లు ఆధార్ ఆధారంగా బయోమెట్రిక్ ధ్రువీకరణ తప్పనిసరి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఒకవేళ కుటుంబ వివాదాలు, ప్రభుత్వ భూమి అనే అనుమానాలు వస్తే కనుక ఆ భూమి రిజిస్ట్రేషన్ నిలిపివేస్తారు. ఆ అధికారం అధికారులకు ఇచ్చింది ప్రభుత్వం. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పూర్వీకుల నుంచి సంక్రమించిన వ్యవసాయేతర స్థలాల రిజిస్ట్రేషన్‌పై కీలక నిర్ణయం తీసుకుంది.

# రోజుకో మలుపు తిరుగుతున్న మొయినాబాద్ డ్రగ్స్ కేసు

హైదరాబాద్, నేటి శుభోదయ ::: మొయినాబాద్ డ్రగ్స్ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ ఐటి) తాజాగా జూబ్లీహిల్స్ కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బాలాజీని అదుపులోకి తీసుకుంది. ఈ అరెస్టుతో డ్రగ్స్ నెట్వర్క్ ఉన్న మరిన్ని పేర్లు వెలుగులోకి వస్తున్నాయి.

**- ఫామ్ హౌస్ కేంద్రంగా డ్రగ్స్ పార్టీలు**

విచారణలో తేలిన వివరాల ప్రకారం, రోహిత్ రెడ్డి కి చెందిన ఫామ్ హౌస్ ను డ్రగ్స్ పార్టీల కోసం ఒక 'డెన్'గా వినియోగించినట్లు సిట్ గుర్తించింది. గతంలో పట్టుబడిన రోహిత్ రెడ్డి, రితీష్ రెడ్డిలను విచారించిన సమయంలో డాక్టర్ బాలాజీ పేరు బయటకు వచ్చింది. డ్రగ్ పెడ్లర్ రాకేష్ వర్మ నుంచి డాక్టర్ బాలాజీకి ఎం డిఎంఏ వంటి ప్రమాదకరమైన డ్రగ్స్ అందినట్లు ఆధారాలు లభించాయి.

**నిందితుల సంఖ్య 15కు చేరిక**

ఈ కేసులో లోతైన విచారణ జరుగుతున్న కొద్దీ నిందితుల జాబితా పెరుగుతోంది. ఇప్పటివరకు 11 మందిగా ఉన్న నిందితుల సంఖ్య, తాజా అరెస్టులతో 15కు చేరింది. పెడ్లర్ రాకేష్ వర్మ, అభిషేక్, డాక్టర్ బాలాజీలతో పాటు మరో వ్యక్తిని కూడా నిందితుల జాబితాలో చేర్చారు.

**- ముగ్గురి కోసం వేట**

ప్రస్తుతం ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారు. వారి కోసం సిట్ బృందాలు గాలిస్తున్నాయి. డాక్టర్ బాలాజీకి డ్రగ్స్ సరఫరా చేయడమే కాకుండా, అతను ఈ పార్టీల నిర్వహణలో ఏవైనా ఇతర బాధ్యతలు చేపట్టాడా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. ఉన్నత వర్గాలకు చెందిన వారు ఈ కేసులో ఇరుక్కోవడంతో నగరంలో తీవ్ర కలకలం రేగుతోంది.

# గురుకుల పాఠశాల 'టెన్త్' విద్యార్థులతో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట మంతి

**ప్రేరణ...కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే**

**-ఎమ్మెల్యే చలోక్తులకు కడుపుబ్బా నవ్విన విద్యార్థినిలు**

**-విద్యార్థుల ఆహ్వానం మేరకు పాఠశాలకు వెళ్లిన ఎమ్మెల్యే.**




గుడివాడ,మార్చి 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) చేసే పనిలో నిజాయితీ,పట్టుదల,ఆత్మ విశ్వాసం ఉంటే అనుకున్న లక్ష్యాలను సాధించుకోవచ్చని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రతి ఒక్కరికి చదుఒక్కటే జీవితాంతం తోడు ఉంటుందన్నారు.గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలోనీ గురుకుల పాఠశాల పదవ తరగతి విద్యార్థులతో గురువారం మధ్యాహ్నం 'మాట మంతి' కార్యక్రమంలో పాల్గొన్నారు.24వ తేదీ మంగళవారం పాఠశాల తనిఖీ సందర్భంగా విద్యార్థులు చేసిన విజ్ఞప్తి మేరకు వచ్చిన ఎమ్మెల్యే రాము ప్రేరణ కెరీర్ గైడెన్స్ అంశాలపై విద్యార్థులతో గంటకు పైగా మాట్లాడుతూ ఒక్కొక్కరి బాగోగులు అడిగి తెలుసుకుంటూ, స్వయంగా మిఠాయిలు పంచారు.స్నేహ పూర్వకంగా మాట్లాడుతూ ఆయన విసిరిన చలోక్తులకు విద్యార్థులు కడుపుబ్బా నవ్వుకున్నారు.మేము ఏ విషయంలో తక్కువ కాదు, క్రమ శిక్షణ పట్టుదలతో ముందుకు సాగుతారా అన్న మాటలకు స్పందించిన విద్యార్థులందరు ముక్త కంఠంతో మీరు చెప్పిన విధంగానే ముందుకు సాగుతామంటూ మాట ఇచ్చారు.మాలో ఉత్తేజం నింపేలా మంచి మాటలు చెప్పారంటూ విద్యార్థులు కరచాలనం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.... నాకు రాజకీయాల కంటే కల్మషం లేని మీతో మాట్లాడుతుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరికీ విద్యార్థి దశ అత్యంత కీలకమన్నారు. పట్టుదల,క్రమశిక్ష ,స్ఫూర్తితో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సాధించడం పెద్ద కష్టం కాదన్నారు. గ్రామాల నుండి వచ్చిన ఎందరో నేడు దేశం గర్వించదగ్గ స్థాయికి ఎదిగారని, అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఓడినప్పుడు బాధపడకుండా, నిజాయితీతో ముందుకు సాగితే తప్పకుండా విజయాలు మన చెంతకు చేరుతాయని విద్యార్థులతో ఎమ్మెల్యే రాము అన్నారు.ముఖ్యంగా ఆడపిల్లలు ఏ విషయంలో తక్కువ కాదని గుర్తించాలనీ, నేడు ప్రపంచం ఎంతో మారిపోయిందని, అనేక రంగాల్లో మహిళలు అగ్ర పదాన ఉన్నారని గుర్తించాలని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఎండిఓ విష్ణు ప్రసాద్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, గురుకుల పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ధర్మో విగ్రహవాన్ రామః సత్యసంధో దృఢవ్రత

**రామో రాజమణిః సదా విజయతే**

**-రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి శ్రీ రాముని ఆశీస్సులు ఉండాలి**

**-రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం, మార్చి 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు. ధర్మస్వరూపుడైన శ్రీరాముడు సత్యం, న్యాయం, కర్తవ్యనిష్ఠలకు ఆదర్శప్రాయుడు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజంలో శాంతి, సౌహార్ద్రాలను నెలకొల్పడం మనందరి బాధ్యతగా భావించాలి.ఆ రాముని ఆశీస్సులతో మన రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో, యువ నాయకుడు నారా లోకేష్ కృషితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని నాకు నమ్మకం ఉంది.ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి, ఐశ్వర్యం నింపాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

## దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గొంది మురళి మోహన్ విజయం



అశ్వరావుపేట మార్చి 26 ( నేటి శుభోదయ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి కం ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజి స్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు గురు వారం ఉత్సాహభరితంగా జరిగా యి. అత్యంత ఉత్కంఠగా సాగిన అధ్యక్ష పదవి పోరులో గొంది ము రళి మోహన్ ఘన విజయం సాధిం చారు. అసోసియేషన్ పరిధిలోని మొత్తం 13 ఓట్లకు గాను 12 ఓట్లు పోల్ అవ్వగా, మెజారిటీ సభ్యులు మురళి మోహన్ వైపు మొగ్గు చూ పారు. అధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వ హించగా,మిగిలిన కీలక బాధ్యత లకు సభ్యులు ఏకగ్రీవంగా ఎంపి క య్యారు.ఉపాధ్యక్షుడిగా ముప్పు డి శ్యామ్ సుధాకర్, ప్రధాన కార్య దర్శిగా లక్కినేని నరేంద్ర బాబు, కోశాధికారిగా తమ బాలరాజు, కార్యదర్శిగా తుమ్మ రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు క్రీడల కార్యదర్శిగా తిర్నాటి సంజయ్, మహిళా ప్రతినిధిగా శృతి తనగాల అరుణ కుమారి, ఈసీ-1 సభ్యుడిగా దార మాధవ రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్ని కల అధికారి నల్లపు ఉదయ్ కుమా ర్ ప్రకటించారు. నూతనంగా ఎన్ని కైన అధ్యక్షుడిని మరియు కార్యవ ర్గ సభ్యులను స్థానిక న్యాయవా దులు ఘనంగా సత్కరించి, అభి నందనలు తెలియజేశారు. బార్ అసోసియేషన్ బలోపేతానికి, న్యాయవాదుల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలియజేశారు

# వెలగలేరులో పోలవరం కుడి ప్రధాన కాలువపై వంతెన నిర్మాణానికి,

## నిమ్మల రామానాయుడుని కలసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



విజయవాడ, మార్చి 26 (నేటి శుభోదయ):- జి.కొండూరు మండలం వెలగలేరులో పోలవరం కుడి ప్రధాన కాలువపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడుని, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు రైతు సోదరులతో కలిశారు. ఈ సందర్భంగా ఇక్కడ వంతెన లేకపోవడంతో స్థానిక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ జి.కొండూరు మండలంలో పులివాగు, బుడమేరు, పోలవరం కుడి ప్రధాన కాలువ ఒకేచోట కలిసే ప్రాంతంలో రైతులు అవతల ఒడ్డుకు దాటేందుకు ముఖ్యంగా వర్షాకాల సమయంలో ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2010-11 మధ్య కాలంలో, ఆపై దాదాపు 10 మంది వరకు ఇక్కడ నీటిలో మునిగి మృత్యువాత పడ్డారన్నారు. ముఖ్యంగా నర్సాయగూడెం చెరువు కింద వ్యవసాయ భూములు సాగు చేస్తున్న మాగాణి రైతులు వర్షాకాల సమయంలో వెలగలేరు నుంచి ఈ సంగమ ప్రాంతాన్ని దాటే సాహసం చేయలేక దాదాపు 32 కిలోమీటర్లు పైగా రానూ పోనూ ప్రయాణిస్తున్నారని అన్నారు. కొత్తకవులూరు మీదుగా నర్సాయగూడెం చెరువుకు వెళ్లి వస్తూ ఎన్నో వ్యయప్రయాసలు పడుతున్నారని పేర్కొన్నారు. ఇక్కడ వంతెన నిర్మించాలని స్థానిక రైతులు ఎన్నో ఏళ్లుగా కోరుతున్నారని పేర్కొన్నారు. రైతులు, సామాన్య ప్రజల బహిరంగ ప్రజాప్రయోజనాల నిమిత్తం ఇక్కడ వంతెన నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. చిననందిగామలో కోతులవాగు వద్ద బెడ్ డ్యామ్ శిథిలావస్థకు చేరి గత ఏడాది వరదలకు కొట్టుకుపోయిందన్నారు. బెడ్ డ్యామ్ నూతనంగా నిర్మించే కంటే ఇక్కడ ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేస్తే సుమారు 1000 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సౌకర్యం కలుగుతుందన్నారు. దీనికి కూడా నిధులివ్వాలని కోరగా మంత్రి రామానాయుడు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తెలిపారు.

# నిర్దిష్ట గడువులోగా సమస్యలు పరిష్కరించాలి

## జి.కొండూరు గ్రామాభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



విజయవాడ, మార్చి 26 (నేటి శుభోదయ):- ప్రజా సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అధికారులను ఆదేశించారు. 'ప్రజాదర్బారు' సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. జి.కొండూరులోని కమ్యూనిటీ హాల్లో మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'ప్రజాదర్బారు' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. 75 మంది వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విన్నారు. ఆయా సమస్యలు పరిష్కరించాలని సంభందిత శాఖాధికారులను ఆదేశించారు. సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన ఎల్.ఓ.సిని లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ జి.కొండూరు గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. జి.కొండూరు నుంచి కొత్తూరు వెళ్లే రహదారి అభివృద్ధికి రూ.60 లక్షలు మంజూరు చేయగా, టెండర్ దశలో ఉందన్నారు. జి.కొండూరులో శ్మశానవాటికకు వెళ్లేందుకు పులివాగుపై వంతెన నిర్మాణానికి రూ.65లక్షలతో ప్రతిపాదనలు పంపామని, మరో నెలలో ఇది కూడా మంజూరు అవుతుందన్నారు. జి.కొండూరు వై జంక్షన్ నుంచి తిరువూరు వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణానికి రూ.3కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కరించేందుకు అన్ని మండల కేంద్రాల్లో వారంలో ఒక రోజు ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వ ప్రజాస్వామ్య పాలనకు 'ప్రజాదర్బారు' కార్యక్రమ నిర్వహణ నిదర్శనమన్నారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్లస్థలాల క్రమబద్ధీకరణ, రైస్ కార్డులు, ఉపాధి, పెన్షన్లు, దివ్యంగుల సర్టిఫికెట్లు మంజూరు, తాగునీటి పైప్ లైన్స్ నిర్మాణం, భూ సంభందిత సమస్యలు, రహదారుల అభివృద్ధి కోసం, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్వహణకు, వివిధ రెవెన్యూ సేవలు, పోలీసు సేవలకు సంబంధించి అర్జీలు వచ్చాయి. ప్రజదర్బార్ వేదికలో అన్నిశాఖల అధికారులు ప్రభుత్వ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టం (పి.జి.ఆర్.ఎస్) ద్వారా ఆన్ లైన్ లో నమోదు చేసి జవాబుదారీతనంతో పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం, సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ప్రజలకు నాణ్యతతో కూడిన సేవలు అందించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రధాని మోడీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , అధికారులు, ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మా భోజనం బాగుంటుందా ప్రతిరోజు మెనూ ప్రకారం కడుపునిండా భోజనం పెడుతున్నారా

## విద్యార్థులను ఆరా తీసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



విజయవాడ, మార్చి 26 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు జి.కొండూరు జడ్పీ హైస్కూల్లో గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, వంటశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్కూల్ టీచర్లు, సిబ్బందితో కలిసి వంట గదిని, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేశారు. క్రీడల సామాగ్రిని, ఆట వస్తువులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన రికార్డుల నిర్వహణను నిశితంగా పరిశీలించారు. బియ్యం నిల్వలను, రికార్డులను పరిశీలించి, 15 కిలోల వ్యత్యాసం గుర్తించారు. ఇకపై అంతా సవ్యంగా ఉండాలన్నారు. బోర్డుపై వ్రాసి ఉన్న రోజువారీ భోజన మెనూను పరిశీలించారు. ముందుగా విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూశారు. కూరలో ఉప్పు కాస్త ఎక్కువైందని గుర్తించి, రుచి విషయంలో జాగ్రత్తగా ఉండాలని వంట నిర్వాహకులకు సూచించారు. ఇకపై పొరపాట్లు జరగకుండా చూసుకుంటామని వంట నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు మన సొంత పిల్లల్లాగా భావించి వంటలను సిద్ధం చేయాలని సూచించారు. రోజూ భోజనం బాగుంటుందా? కడుపునిండా మెనూ ప్రకారం అన్నం పెడుతున్నారా? అని విద్యార్థులను ఎమ్మెల్యే వసంత ప్రశ్నించారు. ప్రతిరోజూ భోజనం బాగానే ఉంటుందని విద్యార్థులు తెలిపారు. వారానికి ఎన్నిసార్లు గుడ్డు పెడుతున్నారని ప్రశ్నించగా 5 సార్లు గుడ్డు పెడుతున్నారని విద్యార్థులు సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం ఇచ్చిన బ్యాగులు, షూస్ ఇతరత్రా సామాగ్రి బాగున్నాయా? కూటమి ప్రభుత్వం ఇచ్చిన బ్యాగులు ఎలా ఉన్నాయని విద్యార్థులను ప్రశ్నించారు. గతంలో కంటే కూటమి ప్రభుత్వం ఇచ్చిన బ్యాగులు, ఇతరత్రా సామాగ్రి నాణ్యతతో ఉన్నాయని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాదు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు రుచికరమైన, శుచికరమైన ఆహారం అందించడంలో అలసత్వం వహించవద్దని అధికారులను ఆదేశించారు. భోజన శాల, క్రీడా మైదానం అభివృద్ధికి హామీ ఇచ్చారు. పాఠశాల ఆవరణతో పాటు అంతా పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మరో వారం రోజుల్లో పాఠశాలను తనిఖీ చేసి, పాఠశాల సమగ్రాభివృద్ధికి సమన్వయంతో కృషి చేస్తామన్నారు. మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నారన్నారు. పేదల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ స్కూళ్ల కంటే ధీటుగా ఉండాలనే ప్రధాన ఆశయంతో ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఆ దిశగా యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు మరింత బాధ్యతగా ఉంటూ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒకప్పుడు తాము కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నామన్నారు. టీవీలు, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని విద్యార్థులకు హితబోధ చేశారు. విద్యార్థులు సమయస్ఫూర్తి, తెలివితేటలు, కార్యదీక్ష, పట్టుదల కలిగి ఉండాలన్నారు. ఎంచుకున్న లక్ష్యాలను కష్టపడి చదువుకుని సాధించాలన్నారు. ప్రతిభ కల విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రతి ఏడాది స్కాలర్షిప్లు అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. అందరూ బాగా చదువుకొని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# విద్యుత్‌ఛార్జీలను తగ్గింపుతో పాటుగా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నాం

## : ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, మార్చి 26 (నేటి శుభోదయ):- రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులపై వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపారని, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గించారని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. విద్యుత్ ఛార్జీలను తగ్గించడమే కాకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్న ఘనత కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిదేనని అన్నారు. గురువారం ఉదయం తూర్పులోని 6వ డివిజన్‌లో బ్రహ్మానందరెడ్డి నగర్ 1వ రోడ్డులో ఎమ్మెల్యే గద్దె పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తెలియజేసిన సమస్యలను పరిష్కరించాల్సిందిగా కార్పోరేషన్ లోని ఆయా విభాగాల అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం డివిజన్‌లోని నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి 40 వేల రూపాయల విలువ చేసే రెండు తోపుడు బండ్లు, ప్లాట్‌ఫారమ్ రిక్షాను గద్దె తన సొంత నిధులతో కొనుగోలు చేసి వారికి ఉచితంగా అందచేశారు. కాపు దుర్గాప్రసాద్, కాసుల పద్మావతికి తోపుడు బండ్లను, ఆవాల రమణకు ప్లాట్‌ఫారమ్ రిక్షాను అందచేశారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. గతంలో విద్యుత్ సమస్యలు చాలా వచ్చేవని, ఇప్పుడు విద్యుత్ సమస్యలు అనేవి లేవని అన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హాయంలో ట్రూఅప్ ఛార్జీలు అని విద్యుత్ వినియోగదారులపై మోయలేని భారాలు విధించారని చెప్పారు. ఐదు సంవత్సరాల వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారని అన్నారు. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్యుత్ వినియోగదారులపై ఆర్థిక భారాలు తగ్గించడానికి ట్రూ డౌన్ అంటూ విద్యుత్ ఛార్జీలను తగ్గించి విద్యుత్ వినియోగదారులకు మేలు చేశారన్నారు. ఏపీ ట్రాన్స్‌కోకు రూ.15 వేల కోట్లు లోటు బడ్జెట్ వచ్చిందని, ఆ నిధులను కూడా తామే భరిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకుని విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపకుండా చేశారన్నారు. మనిషి జీవన విధానంలో ప్రధానంగా భారం పడేది విద్యుత్ ఛార్జీలేని, అలాంటి భారాలను తగ్గించడమే కాకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు గద్దె రామమోహన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, డివిజన్ పార్టీ అధ్యక్షుడు పడాల గంగాధర్, జనసేన నాయకుడు పల్లి దుర్గాప్రసాద్, అమిర్నేని కరుణకుమారి, మజ్జి రామానాయుడు, సతీష్ చంద్ర, సప్ప శ్రీను, వడ్డి సుబ్బారావు, పడాల నాగు, మకర సోమనాయుడు, షకీలా, మకర రామారావు, రాచమళ్ల రాము, సగరపు అప్పారావు, సిరా ప్రసాద్, జయ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కేశినేని చిన్ని పై తప్పుడు వార్తలు రాస్తున్నందుకు నిరసనగా సాక్షి దినపత్రిక ప్రతుల దహనం



విజయవాడ, మార్చి 26 (నేటి శుభోదయ):- పత్రికా ధర్మాన్ని విస్మరించి అబద్దాల వార్తలు రాస్తున్న సాక్షి దినపత్రికను ప్రతి ఒక్కరూ బ్యాన్ చేయాలని పలువురు డిమాండ్ చేశారు. సాక్షి దినపత్రికలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని)పై రాస్తున్న అసత్య కథనాలు నిరసిస్తూ గురువారం సాయంత్రం విజయవాడ పడమట ఎన్టీఆర్ సర్కిల్లో టిడిపి, కూటమి పార్టీల నాయకులు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు ఆందోళన చేశారు. సాక్షి దినపత్రిక ప్రజలను దహనం చేసిన టిడిపి, కూటమి పార్టీల నాయకులు డౌన్ డౌన్ సాక్షి అంటూ నినాదాలు చేశారు. సాక్షి పత్రికను నేలపై పడేసి కాళ్లతో తొక్కుతూ తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్ మాట్లాడుతూ సాక్షి పత్రిక వైసిపి పార్టీ కరపత్రం గా మారిందన్నారు. వైసీపీకి రాజకీయ లబ్ది చేకూర్చేలా ప్రతిరోజూ అబద్దాలు రాస్తూ, కూటమిలోని ఎమ్మెల్యేలకు , ఎంపీలకు మధ్య తగాదాలు పెట్టే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ ప్రతిష్ట దిగజార్చేలా సాక్షి పత్రిక బూటకపు వార్తలు రాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ చిన్ని విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారనీ, ఢిల్లీ నుండి , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి అనేక ప్రజా ఉపయోగ పనుల కోసం నిధులు తీసుకువస్తున్నారన్నారు. అది చూడలేక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాక్షి పత్రికను అడ్డుపెట్టుకుని కూటమి పార్టీల నాయకుల పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఎంపీ కేశినేని చిన్ని పై కాల్ డేటా పేరుతో అబద్ధపు వార్త రాసి ఆయన పరువుకు నష్టం కలిగేలా సాక్షి పత్రికలో వార్త రాశారని, ఎంపీ పై అబద్ధపు వార్త రాసిన సాక్షి పత్రిక తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టిడిపి రాష్ట్ర చెన్నుపాటి గాంధీ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి వైసిపి నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అడ్డంకిగా మారాడని, టిడిపి కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక పోతున్నాడు అన్నారు ఆ క్రమంలోనే 2.85 లక్షల కోట్ల మెజారిటీతో గెలిచి అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా ఉన్న ఎంపీ కేశినేని చిన్ని పై బురదజల్లే రీతిలో తప్పుడు కథనాలు సాక్షి పత్రిక ద్వారా రాయిస్తున్నారన్నారు. ఇప్పటికైనా జగన్ బుద్ధి తెచ్చుకుని సరైన మార్గంలో నడవాలని హితవు పలికారు. జగన్మోహన్ రెడ్డిని, సాక్షి దినపత్రికను ప్రజలు బాయ్ కాట్ చేయాలన్నారు. టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం మాట్లాడుతూ ప్రజాప్రతినిధులపై తప్పుడు రాతలు సరికాదన్నారు. మాజీ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వైఎస్ఆర్ సీపీకి 11 సీట్లు బుద్ధి చెప్పినా ఇంకా వైయస్ జగన్ కు మాత్రం బుద్ధి రావడం లేదన్నారు. సాక్షి పత్రికలో ఎంపీ కేశి నేని చిన్నిపై రాసిన అసత్య వార్తలు వెంటనే వెనక్కి తీసుకుంటూ సాక్షి యాజమాన్యం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, జాస్తి సాంబశివరావు, ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, ఏపీ నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు, టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పర్వతనేని రత్నశ్రీ, డైరెక్టర్ దయాల శిరీష గాంధీ, 2వ డివిజన్ అధ్యక్షుడు దాసరి గాబ్రియేల్, 11వ డివిజన్ అధ్యక్షుడు నాదెళ్ల రాజేష్, 14వ డివిజన్ అధ్యక్షుడు కర్ణ రమేష్, 10వ డివిజన్ అధ్యక్షుడు జయప్రకాష్, 8వ డివిజన్ అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్, 3వ డివిజన్ అధ్యక్షుడు తడి బాబూరావు, వుడా మాజీ చైర్మన్ తూమాటి ప్రేమ్‌నాథ్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి చరణ్ సాయి యాదవ్, సీనియర్ నాయకులు వ్యాస్, కిలారు చంద్రశేఖర్, చలసాని రమణ, విద్యార్థి నాయకుడు పి దర్శిత్, నాయకులు గుండు శ్రీను, మాదాల చిన్నతల్లి మరియు కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తల పాల్గొన్నారు

# డీలిమిటేషన్‌పై పార్టీల్లో ఆశలు

- తెలంగాణలో అధికారం ఎవరిదో నిర్ణయించేది ఆ రెండు జిల్లాలేనా
- తెలంగాణలో అధికారంలోకి వచ్చేది ఎవరో డిసైడ్ చేసేది ఆ రెండు జిల్లాలేనా
- గ్రేటర్‌లో మెజార్టీ సీట్లు గెలిచిన వారికే పవర్ దక్కనుందా
- నెక్స్ట్ తెలంగాణ రాజకీయాల్లో ఆ రెండు జిల్లాలే చుట్టే తిరగనున్నాయా
- అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది




హైదరాబాద్, నేటి శుభోదయ ::: నియోజకవర్గాల పునర్విభజనతో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోనే అత్యధికంగా అసెంబ్లీ సీట్లు పెరగబోతున్నాయని అంచనా. అదే జరిగితే ఆ రెండు జిల్లాలే తెలంగాణలో పవర్ ఎవరిదో డిసైడ్ చేసే అవకాశం ఉంది. నియోజకవర్గాల పునర్విభజనతో తెలంగాణ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారనుంది. నియోజకవర్గాల సంఖ్య పెరగనుండటంతో కొత్త తరం నాయకులు తెరపైకి వస్తున్నారు. నియోజకవర్గాల్లో పాతుకుపోయిన సీనియర్ల తర్వాత టికెట్ కోసం ఎదురుచూస్తున్న లీడర్లకు కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఆశలు చిగురిస్తున్నాయి. కేంద్రం చెబుతున్న ప్రకారం తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 119 నుంచి 179కు, లోక్‌సభ సీట్ల సంఖ్య 17 నుంచి 26కు పెరగనుంది. దీంతో కొత్తగా 60 సెంబ్లీ సీట్లు, 9 లోక్‌సభ సీట్లు ఏర్పడనున్నాయి.

### - టికెట్ పొందలేకపోయిన నేతల్లో చిగురిస్తున్న ఆశలు

ప్రస్తుతం చాలా నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీలకు చెందిన సీనియర్ నేతలు పాతుకుపోయి ఉండటం, వారిని ఆ స్థానం నుంచి కదిలించడం పెద్ద సవాల్‌గా మారింది. ఇప్పుడు పునర్విభజనతో సీనియర్లు, ఇతర కారణాలతో గతంలో టికెట్ పొందలేకపోయిన నేతల్లో ఆశలు చిగురిస్తున్నాయి. మరోవైపు దామాషా పద్ధతిలో మంత్రుల సంఖ్య కూడా పెరగనుంది. ప్రస్తుతం క్యాబినెట్‌లో సీఎం సహా 18 మందికే అవకాశముండగా రాష్ట్రంలో 179 మంది ఎమ్మెల్యేలకుగాను సీఎం సహా 27 మందికి మంత్రివర్గంలో చోటు దక్కనుంది.

### - రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా సీట్లు పెరుగుతాయని అంచనా

నియోజకవర్గాల పునర్విభజనతో పాటు ఉమెన్ రిజర్వేషన్లు అమల్లోకి వస్తే సీన్ మరింత మారనుంది. అసెంబ్లీ సీట్ల సంఖ్య 179కి పెరగనుండగా అందులో 60 సీట్ల దాకా మహిళలకే రిజర్వ్ కానున్నాయి. అలాగే 7 పార్లమెంటు సీట్లూ రిజర్వ్ కానున్నాయి. పైగా నియోజకవర్గాల పునర్విభజనతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే అత్యధికంగా సీట్లు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. ఈ జిల్లా పరిధిలో శేరిలింగంపల్లి, ఉప్పల్, ఎల్బీనగర్, మేడ్చల్, కూకట్‌పల్లి, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో సగటున 4 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. శేరిలింగంపల్లిలో 7.32 లక్షలు, ఉప్పల్‌లో 4.54 లక్షలు, మల్కాజ్‌గిరిలో 4.30లక్షల మంది ఓటర్లు ఉన్నారు.

### - ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే 20 కొత్త నియోజకవర్గాలు

పునర్విభజనలో ఒక నియోజకవర్గానికి ఓటర్ల సంఖ్య గరిష్టంగా 2.20 లక్షలకు కుదించే అవకాశముంది. అదే జరిగితే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే 20 కొత్త నియోజకవర్గాలు ఏర్పాటవుతాయన్న అంచనా ఉంది. అలాగే సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలోని జూబ్లీహిల్స్, సనత్‌నగర్, అంబర్‌పేట్, ముషీరాబాద్, నాంపల్లి, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లోనూ పరిమితికి మించి ఓటర్లు ఉన్నారు. హైదరాబాద్ జిల్లాలోని హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో కొత్తగా 8 నుంచి 10 వరకు కొత్తగా అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందని అంటున్నారు. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలు కలుపుకొని 28 నుంచి 30 అసెంబ్లీ సీట్లు, 2 నుంచి 4 లోక్ సభ సీట్లు పెరిగే ఛాన్స్ ఉంది. ఈ రెండు జిల్లాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 57 నుంచి 59 వరకూ చేరుకోవచ్చు. డీలిమిటేషన్‌తో 179 నియోజకవర్గాలు అయితే అందులో అత్యధికంగా 59 నియోజకవర్గాలు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో ఉండనున్నాయి. ఇదే జరిగితే ఇక్కడ మెజార్టీ సాధించిన పార్టీలే అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఓల్డ్ సిటీ సీట్లు పెద్దగా పెరిగే అవకాశం లేకపోవడంతో ఎంఐఎం ప్రభావం కొంతమేర తగ్గే ఛాన్స్ ఉందని లెక్కలు వేసుకుంటున్నారట. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకునే సీఎం రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించడంతో గ్రేటర్ హైదరాబాద్‌లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టారనే టాక్ వినిపిస్తోంది

# శ్రీ జగన్మాతను దర్శించుకున్న ఏపీ కేబినెట్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కుటుంబం




విజయవాడ, మార్చి 26 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేబినెట్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తన పుట్టినరోజును పురస్కరించుకుని విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మను సతీసమేతంగా దర్శించుకున్నారు. గురువారం రాత్రి ఆలయానికి చేరుకున్న మంత్రి దంపతులకు ఆలయ కార్యనిర్వహణాధికారి (జు.వా) వి.కె. శీనానాయక్ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు దంపతులకు అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందించి, అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, తీర్థప్రసాదాలను అందజేశారు.

# జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న జగ్గంపేట సిఐ,ఎస్ఐ



కాకినాడ జిల్లా, మర్చి 26 నేటి శుభోదయ:కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా క్రైమ్ సమీక్ష సమావేశం నేర నియంత్రణపై ఎస్పీ శ్రీ బిందు మాధవ్ ఐపీఎస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఎస్పీ చేతుల మీదుగా జగ్గంపేట సిఐ బి.తిరుపతిరావు,జగ్గంపేట ఎస్సై టీ రఘునాథరావుకు ఎస్పీ ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఇటీవల కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మన్యం వారి పాలెం గ్రామంలో 80 సంవత్సరాల వృద్ధుడు గెద్దం కన్నయ్య అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు...ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులకు ఎటువంటి ఆధారాలు లభించకపోయిన జగ్గంపేట సిఐ తిరుపతిరావు,ఎస్ఐ రఘునాథరావు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా, ప్రత్యేక శ్రద్ధతో కేసును చేదించి,ముద్దాయిని అదుపులోకి తీసుకుని కోర్టుకు హాజరు పరిచారు.. ఈ యొక్క హత్య కేసును జగ్గంపేట పోలీసులు చాకచక్యంగా చేదించడంతో ఎస్పీ అభినందించడం జరిగిందన్నారు.



# మొదటి సినిమా టైమ్‌లో తెలుగు రాదు కానీ ఇప్పుడేమో!




టాలీవుడ్‌లో వేగంగా ఎదుగుతున్న హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన సంయుక్త మీనన్ ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. గత కొన్నేళ్లుగా ఆమె నటించిన సినిమాలు వరుస విజయాలను అందుకోవడంతో ఇండస్ట్రీలో ఆమెకు మంచి డిమాండ్ ఏర్పడింది. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న సంయుక్త చేసిన కొన్ని వ్యాఖ్యలు, ముఖ్యంగా ఆమె తెలుగులో మాట్లాడిన తీరు ఇప్పుడు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. సినిమాల్లో తన క్యూట్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న సంయుక్త, నిజ జీవితంలో కూడా అంతే సరదాగా మాట్లాడే వ్యక్తిత్వం కలిగినట్టుగా ఆ పోడ్‌కాస్ట్ చూస్తుంటే అర్థమవుతుంది. ముఖ్యంగా ఆమె తెలుగులో మాట్లాడే విధానం ప్రేక్షకులను మరింత ఆకట్టుకుంటోంది. ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాతనే తెలుగు నేర్చుకున్న సంయుక్త, తన మొదటి సినిమా టైమ్ లో తనకు తెలుగు రాదని నిజాయితీగా ఒప్పుకున్నారు. కానీ సెకండ్ మూవీ విరూపాక్ష టైమ్ లో తాను తెలుగు నేర్చుకున్నానని, తనకు తెలుగుని చాలా ఈజీగా నేర్పించేవాళ్లు ట్యూటర్లుగా ఉన్నారని, వారి వల్లే తాను చాలా త్వరగా తెలుగు నేర్చుకోగలిగానని, మనం ఏదైనా భాషలో మాట్లాడితే దానికి సంబంధించి ఓ బాడీ లాంగ్వేజ్ ఉంటుందని, తన మాతృభాష మాట్లాడేటప్పుడు తన బాడీ లాంగ్వేజ్ ఎలా ఉంటుందో తెలుగు మాట్లాడేటప్పుడు కూడా తన బాడీ లాంగ్వేజ్ దాదాపు ఒకేలా ఉంటుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.కాగా ఆ పాడ్‌కాస్ట్‌లో సంయుక్త తెలుగులో మాట్లాడుతున్న వీడియో క్లిప్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సంయుక్త తెలుగు నేర్చుకున్నప్పటికీ, ఇప్పుడు కూడా తెలుగును కొంత ఇంగ్లీష్‌తో మిక్స్ చేస్తూ మాట్లాడుతుంది. కొన్నిసార్లు ఆమె మాట్లాడే మాటలు కొంచెం బ్రోకెన్‌గా ఉన్నా, తెలుగులో మాట్లాడాలని అమ్మడు చేస్తున్న మాత్రం అభిమానులకు చాలా క్యూట్‌గా అనిపిస్తోంది. వాస్తవానికి ఇలా ఎవరైనా సగం సగం తెలుగు మాట్లాడే సందర్భాల్లో సాధారణంగా సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఎక్కువగా కనిపించినా, సంయుక్త విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. ఆమె మాట్లాడే తీరు సహజంగా ఉండటమే కాకుండా, భాషను నేర్చుకోవడానికి చేస్తున్న ప్రయత్నం నెటిజన్లను ఆకట్టుకుంటోంది. తెలుగు మాట్లాడేందుకు ఆమె చేస్తున్న ప్రయత్నం చాలా జెన్యూన్‌గా ఉందని, హీరోయిన్ అయినా ఇంత సింపుల్‌గా మాట్లాడటం చాలా బాగుందంటూ పలువురు అభిమానులు ఆ వీడియోలకు కామెంట్లు చేస్తున్నారు.



ఇక సంయుక్త కెరీర్ విషయానికొస్తే ఆమె ఇప్పటికే టాలీవుడ్‌లో వరుస విజయాలతో మంచి స్థానం సంపాదించుకుంది. సంయుక్త నటించిన బింబిసార, సార్, విరూపాక్ష లాంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను అందుకున్నాయి. సంయుక్త చేసిన సినిమాల్లో అఖండ2 తప్ప మిగిలిన అన్నీ సినిమాలూ కమర్షియల్ గా కూడా వర్కౌట్ అయినవే. రీసెంట్ గా శర్వానంద్ తో నారీ నారీ నడుమ మురారి సినిమాతో కూడా సంయుక్త మరో హిట్ ను ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం తన చేతిలో మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులుండటంతో టాలీవుడ్‌లో ఆమెకు ఉన్న డిమాండ్ తగ్గేలా కనిపించడం లేదు. ఒకవైపు సినిమాలతో విజయాలు సాధిస్తూ, మరోవైపు సోషల్ మీడియాలో తన సహజ స్వభావంతో అభిమానులను ఆకట్టుకుంటూ సంయుక్త మీనన్ ఇప్పుడు టాలీవుడ్‌లో అత్యంత పాపులర్ హీరోయిన్‌లలో ఒకరిగా నిలుస్తోంది. ఆమె మాట్లాడే క్యూట్ తెలుగు నుంచి, అభిమానులతో కలిసిపోవాలనే ప్రయత్నం వరకు అన్నీ కలిపి ఆమెకు మరింత అభిమానాన్ని తెచ్చిపెడుతున్నాయి.

మూడవ ప్రపంచ యుద్ధం మొదలైనా

# 'వారణాసి' ఆగదు!






మిడిల్ ఈస్ట్‌లో నెలకొన్న యుద్ధ పరిస్థితుల కారణంగా విదేశాల్లో షూటింగ్ ప్లాన్ చేసిన సినిమాలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. యూరప్ వెళ్లే విమానాలు ఎక్కువగా దుబాయ్ మీదుగానే వెళ్లాల్సి ఉండటం, అక్కడ విమానాల రాకపోకలు నిలిచిపోవడంతో షూటింగ్స్ క్యాన్సిల్ చేసుకుంటున్నారు. ఎప్పుడు ఏ ప్రాంతం మీద బాంబులు జార విడుస్తారో తెలియని ఉద్రిక్తత పరిస్థుల నడుమ రిస్క్ తీసుకోవడానికి ఏ దర్శక, నిర్మాత సిద్దంగా లేరు. కానీ దర్శకశిఖరం రాజమౌళి మాత్రం మూడవ ప్రపంచం యుద్ధం మొదలైన సరే వెనక్కి తగ్గేలా కనిపించలేదు.మీ వార్ మీది..నా వార్ నాది అంటూ అమెరికా-ఇజ్రయెల్-ఇరాన్ దేశాల మధ్య యుద్దాన్ని సైతం లెక్కచేయకుండా ప్రణాళిక సిద్దం చేస్తున్నారు. పక్కా ప్రణాళికతో జక్కన్న అండ్ కో షూటింగ్ కి సిద్ధమవుతున్నారు. ఇటీవలే జార్జియాలో షెడ్యూల్ పూర్తి చేసుకున్న మహేష్ బాబు -రాజమౌళి బృందం, దుబాయ్ మీదుగా కాకుండా ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సురక్షితంగా భారత్‌కు చేరుకున్నారు. దీంతో అంటార్కిటికా షెడ్యూల్ విషయంలోనూ రాజమౌళి ఇదే వ్యూహాన్ని రచిస్తున్నారు. అంటార్కిటాకు చేరుకునేందకు చాలా రకాల మార్గాలున్నాయి.కానీ రాజమౌళి ఆ మార్గంలో కాకుండా కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. దీనిలో భాగంగా తొలుత నేరుగా దక్షిణ అమెరికాకు వెళ్లి, అక్కడి నుండి అంటార్కిటికా చేరుకోనున్నారు. మరి అంటార్కిటికాలో యుద్ధం వచ్చే అవకాశం లేదా?





అంటే అందుకు అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం అక్కడ ఎలాంటి యుద్ధ వాతావరణం లేదు. అందుకు కారణం అంటార్కిటికా ఒప్పందం. 1959లో జరిగిన అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం, అంటార్కిటికాను కేవలం శాంతియుతమైన పనులకు , శాస్త్రీయ పరిశోధనలకు మాత్రమే ఉపయోగించాలి. అక్కడ సైనిక కార్యకలాపాలపై నిషేధం ఉంది. ఈ ఖండంలో ఎటువంటి సైనిక స్థావరాలను నిర్మించడం, ఆయుధాలను పరీక్షించడం లేదా సైనిక విన్యాసాలు చేయడం పూర్తిగా నిషేధం. ఏ ఒక్క దేశం కూడా అంటార్కిటికా మాదే అని సొంతం చేసుకోలేదు. ఇది ప్రపంచ దేశాల ఉమ్మడి ఆస్తిగా పరిగణించబడుతుంది. ఇక్కడ ఖనిజాల కోసం తవ్వకాలు జరపడం కూడా నిషేధించబడింది. కేవలం పర్యాటకం , పరిశోధనలకు మాత్రమే అనుమతి ఉంటుంది. షూటింగ్ అనుమతులు కూడా ఉండవు. కానీ రాజమౌళి తన ఇన్ ఫ్లూయెన్స్ తో -వారణాసి- షూటింగ్ అనుమతులు సంపాదించారు. దీంతో రాజమౌళి అండ్ కో ఎలాంటి ఇబ్బంది లేకుండా వారణాసి షూటింగ్ చేసుకోవచ్చు. అక్కడ వరకూ చేరడమే కాస్త సాహసంగా పరిగణించాలి.







# గ్లామర్ తో పిచ్చెక్కిస్తున్న దేవియాని శర్మ!




ఈ మధ్యకాలంలో ఎక్కువగా సినిమా సెలబ్రిటీలు తమ ఉనికిని చాటుకోవడానికి సోషల్ మీడియాను అతిపెద్ద ప్లాట్ఫారం గా చేసుకుంటున్నారు. సినిమాలలో అవకాశాలు వచ్చిన రాకపోయినా ఇటు సోషల్ మీడియాలో మాత్రం నిత్యం యాక్టివ్ గా ఉంటూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. అందులో భాగంగానే ఎంతోమంది గ్లామర్ ప్రదర్శిస్తూ అభిమానులలో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంటున్నారని చెప్పాలి . ఈ క్రమంలోనే తన అందంతో, అభినయంతో ఎప్పటికప్పుడు ట్రెండీ ఔట్ఫిట్స్ తో వార్తల్లో నిలిచే దేవియాని శర్మ ఇప్పుడు తాజాగా స్విమ్ సూట్ తలపించేలా గ్రీన్ కలర్ డ్రెస్ లో కనిపించి తన అందాలతో మెస్మరైజ్ చేసింది. రాళ్లపై చాలా ప్రత్యేకంగా ఫోజులు ఇచ్చిన ఈమె.. అందులో తన కాన్ఫిడెంట్ లెవెల్స్ ను మరింత పెంచుకుందనే చెప్పాలి. గ్లామర్ తో హీట్ పుట్టించడమే కాకుండా హుందాతనంగా స్పెషల్ ఫోజులు ఇచ్చిన తీరుకు అభిమానులు ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం దేవియాని శర్మ షేర్ చేసిన ఈ అవుట్ ఫిట్ సోషల్ మీడియాలో హీట్ పుట్టిస్తోంది..అసలే వేసవి మొదలవుతుంటే.. భగభగ మండే సూర్యుడు తాపానికి తట్టుకోలేకపోతుంటే.. మీరేమో ఇలా గ్లామర్ వలకబోస్తూ నెట్టింట హీట్ పుట్టిస్తున్నారు అంటూ అభిమానులు సరదాగా కామెంట్లు చేస్తున్నారు. ఇక ప్రస్తుతం ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. దేవియాని శర్మ 1993 మే 30న న్యూఢిల్లీలో సునీల్ శర్మ , నీనా శర్మ దంపతులకు జన్మించింది. ఈమెకు సోదరి సోనం శర్మ ఉన్నారు. టీనేజ్ లోనే మోడలింగ్ వైపు వెళ్లిన ఈమె.. నటనపై ఆసక్తితో కొన్ని నాటకాలలో కూడా నటించింది.. 2020లో వచ్చిన రొమాంటిక్ ప్రేమ కథ చిత్రం భానుమతి అండ్ రామకృష్ణ సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయమైన దేవియాని.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంది ..ఇక అటు జియో హాట్ స్టార్ లో రొమాంటిక్, సైతాన్ చిత్రాలతో పాటు సేవ్ ది టైగర్స్ వంటి సిరీస్ లతో విపరీతమైన పేరు కూడా సొంతం చేసుకుంది. ఇకపోతే ఈమె మొదట తన సినిమా కెరియర్ ను హిందీ పరిశ్రమ నుండి ప్రారంభించడం గమనార్హం . లవ్ శుదా చిత్రం ద్వారా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది.. ఇందులో చిన్న పాత్ర పోషించి ప్రేక్షకులను మెప్పించింది.. ఇక ప్రస్తుతం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్న దేవియాని ఇలా అందాలు ఆరబోస్తూ ఇన్‌స్టాగ్రామ్ లో మంట రాజేస్తోంది.

# ఇతర స్టార్లను అనసూయ పరోక్షంగా ప్రశ్నిస్తుందా?




టాలీవుడ్ స్టార్ హీరో జూ. ఎన్టీఆర్ తాజాగా మహిళల గౌరవంపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. మొదటి నుంచి మహిళల పట్ల అపార గౌరవంతో ఉండే తారక్, మహిళా దినోత్సవం సందర్భంగా బెంగళూరులో జరిగిన ఒక ప్రైవేట్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో మహిళలను గౌరవించే సంస్కారం పుట్టుకతోనే ప్రారంభం కావాలని పేర్కొన్నారు. ముఖ్యంగా తన ఇద్దరు కొడుకులను మహిళలను గౌరవించేలా పెంచుతానని తారక్ ఇచ్చిన మాట అభిమానులతో పాటు నెటిజన్లను ఆకట్టుకుంది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో పలువురు సినీ ప్రముఖులు కూడా స్పందిస్తున్నారు. ఎన్టీఆర్ వీడియోను షేర్ చేసిన అనసూయ ఈ క్రమంలో సినీ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ చేసిన వ్యాఖ్యలు ప్రత్యేకంగా దృష్టిని ఆకర్షించాయి. మహిళా సాధికారత, సమానత్వం వంటి అంశాలపై తరచూ తన అభిప్రాయాలను వెల్లడించే అనసూయ, తారక్ మాట్లాడిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ స్పందించారు. మహిళల గౌరవం గురించి ఒక స్టార్ హీరో బహిరంగంగా మాట్లాడటం చూడటం చాలా ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. సమాజంలో ప్రభావం కలిగిన వ్యక్తులు ఇలాంటి విషయాలపై మాట్లాడితే అది మంచి మార్పుకు దోహదపడుతుందని ఆమె అభిప్రాయపడినట్టు కనిపిస్తోంది. ూశ్రీంశీ =ముం - మొదటి సినిమా టైమ్‌లో తెలుగు రాదుడ కానీ ఇప్పుడేమో! మిగిలిన స్టార్లు స్పందించాలి అయితే అనసూయ పోస్టులో వేరే విషయాలు కూడా ప్రతిస్పుటిస్తున్నాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఎన్టీఆర్ లాంటి స్టార్ హీరో మహిళల గురించి మాట్లాడటాన్ని ప్రశంసించిన ఆమె వ్యాఖ్యలు, ఇతర స్టార్ హీరోలు ఈ అంశంపై ఎక్కువగా స్పందించకపోవడంపై పరోక్షంగా ప్రశ్న లేవనెత్తినట్టుగా భావిస్తున్నారు. ప్రముఖులు సామాజిక అంశాలపై మాట్లాడితే అది సమాజంపై సానుకూల ప్రభావం చూపుతుందనే అభిప్రాయం అనసూయ వ్యాఖ్యల ద్వారా వ్యక్తమైందని కొందరు విశ్లేషిస్తున్నారు. మహిళల భద్రత, గౌరవం లాంటి అంశాలు ప్రస్తుతం సమాజంలో విస్తృతంగా చర్చకు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సినీ ప్రముఖులు తమ వేదికలను ఉపయోగించి ఇలాంటి విషయాలపై మాట్లాడటం చాలా మందికి స్ఫూర్తినిస్తుంది. ముఖ్యంగా పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్న స్టార్ హీరోలు ఇచ్చే సందేశాలు యువతపై ప్రభావం చూపుతాయని సామాజిక వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున స్పందనను రాబట్టాయి. తన ఇద్దరు కొడుకులను మహిళలను గౌరవించేలా పెంచుతానని ఆయన చెప్పడం అభిమానులను ఆకట్టుకుంది. తారక్ మాటలు చాలా స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అదే సమయంలో అనసూయ చేసిన స్పందన కూడా కొత్త చర్చకు దారి తీసింది. మొత్తానికి మహిళల గౌరవం గురించి ఒక ఎన్టీఆర్ చేసిన వ్యాఖ్యలు, వాటిపై అనసూయ చేసిన ప్రశంసలు కలిపి ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చకు కారణమయ్యాయి. సమాజంలో మహిళల పట్ల గౌరవం పెరగాలంటే కుటుంబం నుంచే ఆ విలువలు మొదలవ్వాలన్న సందేశం ఈ చర్చల ద్వారా మరోసారి ముందుకు వచ్చినట్లైంది.

# హీట్ పుట్టిస్తున్న ప్రభాస్ బ్యూటీ!



సీజన్ కి తగ్గట్టుగా ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి అటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ మరింత క్రేజ్ దక్కించుకుంటున్నారు సెలబ్రిటీలు. ముఖ్యంగా అకౌంట్ ఉంటే చాలు తమ అందాలు ఆరబోస్తూ.. అటు దర్శక నిర్మాతల కంట్లో కూడా పడుతున్నారని చెప్పాలి. ఈ క్రమంలోనే ఎంతోమంది హీరోయిన్స్ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ వలకబోస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు . పైగా పబ్లిక్ ఈవెంట్లలో, సినిమా ఫంక్షన్లలో సందడి చేసిన ఈ ముద్దుగుమ్మలు. అందుకు సంబంధించిన ఫోటోలను తాజాగా తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల ద్వారా షేర్ చేస్తూ అభిమానులకు మంచి అందాల ట్రీట్ ఇస్తున్నారని చెప్పాలి. ఇదిలా ఉండగా తాజాగా ప్రభాస్ బ్యూటీగా పేరు దక్కించుకున్న రిద్ధి కుమార్.. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్న కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో మరింత వైరల్ గా మారుతున్నాయి. హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన స్లీవ్ లెస్ లెహంగా ధరించిన ఈమె.. ముత్యాలతో అద్భుతంగా రూపొందించిన ఈ డ్రెస్. తన మేనిఛాయతో అందాలు ఒలకబోస్తూ ప్రేక్షకులను మరింత మెస్మరైజ్ చేస్తోంది. ముఖ్యంగా నెక్ ను గ్రీన్ కలర్ స్టోన్ చైన్ తో ఫుల్ ఫిల్ చేసింది. మొత్తానికైతే రిద్ధి కుమార్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు. తన అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ సమ్మర్ వేళ మరింత హీట్ పుట్టిస్తుంది అని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఒక ఈవెంట్ కి హాజరైన ఈమె. అక్కడ వివిధ రంగాలలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి అవార్డులు అందుకున్న మహిళలను కలిసినందుకు తాను ఎంతో గర్వంగా ఫీల్ అవుతున్నాను అంటూ క్యాప్షన్ గా రాసుకొచ్చింది. ఇక ప్రస్తుతం రిద్ధీ కుమార్ షేర్ చేసిన ఈ ఫోటోలు, ఇచ్చిన క్యాప్షన్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. మహారాష్ట్రలోని షిర్డి సమీపంలో ఉన్న కోపర్గావ్ ప్రాంతంలో ఒక సైనిక కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి భారత సైన్యంలో అధికారి కాగా, ఈమె పూణేలోని ఫెర్గ్యూసన్ కళాశాల నుండి తత్వశాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీ అందుకుంది. సినిమాలోకి రాకముందు మోడల్ గా పనిచేసిన ఈమె.. పలు ఫ్యాషన్ షోలు , ప్రాంతీయ అందాల పోటీల్లో పాల్గొనింది. 2018లో రాజ్ తరుణ్ సరసన లవర్ అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె.. ఆ తర్వాత విరాజ్ అశ్విని సరసన అనగనగా ఓ ప్రేమ కథలో కనిపించింది. ఇకపోతే ప్రసిద్ధ క్యాడ్బరీ డైరీ మిల్క్ యాడ్ లో కూడా కనిపించిన రిద్ధీ ఇటీవల ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ది రాజా సాబ్ సినిమాలో హీరోయిన్ గా నటించి ఆకట్టుకుంది. ఇందులో రిద్ధీ తో పాటు నిధి అగర్వాల్ , మాళవిక మోహనన్ కూడా నటించిన విషయం తెలిసిందే. అటు టెలివిజన్ సిరీస్ లలో కూడా నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది రిద్ధీ కుమార్.



NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .